VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

నేడు సినిమాలకు సెలవు

సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాపం తెలియజేస్తూ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి బుధవారం నాడు సూపర్‌స్టార్ కృష్ణ గౌరవార్థం సినిమా థియేటర్లకు సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది.

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు కార్తీక దామోదర స్వామి కొరకు ఆర్డర్ చేయండి నేరుగా మీ ఇంటికే అందించ బడతాయి పువ్వు ఒత్తులు..కాడ ఒత్తులు..365 ఒత్తులు..కమలం ఒత్తులు 9248547596 శంకోట Speed Post and APSRTC DOOR DELIVERY....48 to 72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 40 విశాఖపట్నం, 16 నవంబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు: బొత్స

విజయనగరం: వచ్చే విద్యాసంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో 3వ తరగతి నుంచి డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. 1,2 తరగతులకు స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేస్తామన్నారు. పీట రక్షణ కోసం ప్రతీ పాఠశాలకు ఒక వాచ్‌మెన్‌ను నియమించడమే కాకుండా, సిసి కెమేరాలను కూడా అమర్చనున్నట్లు వెల్లడించారు. ఎంపిపి మీసాల విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన గరివిడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయం, విద్య, వైద్యారోగ్యం, గృహనిర్మాణం, స్త్రీశిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, విద్య, వైద్యారోగ్యం, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎటువంటి సమస్యనైనా చర్చించి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. నాడూ-నేడు కార్యక్రమం ద్వారా దశలవారీగా అన్ని పాఠశాలల్లో మౌలిక, అధునాతన సదుపాయాలను కల్పించడం జరుగుతోందని అన్నారు. సంక్రాంతి పండుగ లోగా రాష్ట్రంలోని సుమారు 5 లక్షలమంది, 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. ఆంగ్ల మాధ్యమం చాలా అవసరమని, ఇది పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని సభ్యులు అభిప్రాయపడ్డారు. సభ్యుల సూచనల మేరకు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కోసం ప్రతీ శనివారం వారం ఒక పీరియడ్‌ను కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపిటీసీలు వారంలో రెండు రోజులు పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్యం, తరగతుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించాలని కోరారు. దీనికోసం అన్ని పాఠశాలల్లో త్వరలో విజిటర్స్ బుక్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ చదువుకోవాలన్న ఉద్దేశంతోనే, అమ్మ ఒడి పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రవేశపెట్టారని మంత్రి స్పష్టం చేశారు.

గృహ నిర్మాణ శాఖపై సమీక్షిస్తూ, నిర్మాణం ప్రారంభించని ఇళ్లను రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు. మండలంలో 176 మంది ఇప్పటికీ ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేదని, మరి కొంతమంది గోతులు తవ్వేసి వదిలేశారని అధికారులు తెలిపారు. వీరికి నోటీసులు ఇచ్చి, డిసెంబరు 15 వరకు గడువు ఇవ్వాలని, అప్పటికీ నిర్మాణాన్ని ప్రారంభించకపోతే రద్దు చేయాలని ఆదేశించారు. వారి స్థానంలో అర్హత ఉన్నకొత్త వారికి ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరికీ పోషకాహారం అందించాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. పాలు కొరత మళ్లీ తలెత్తకుండా చూడాలని, సంబంధిత అధికారులతో మాట్లాడారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి, ప్రతిపాదిత పనులన్నిటినీ త్వరలో మంజూరు చేస్తామని చెప్పారు. అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందించాలన్నది ముఖ్యమంత్రి విధానమని మంత్రి స్పష్టం చేశారు. అర్హులు ఎవరైనా ఏదైనా కారణం వల్ల పథకాలు అందకుండా మిగిలిపోతే, అటువంటి వారికి కూడా ఇప్పించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా, సమన్వయంతో ప్రజలకు సేవలందించాలని మంత్రి కోరారు.

జెడ్‌పి చైర్మన్

(మిగతా 2లో)

ఇండోనేషియాలోని బాలిలో ప్రధాని ప్రసంగం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండోనేషియా లోని బాలి లో భారతీయ ప్రవాసులు మరియు ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా 8 వందల మందికి పైగా సభికులతో మంగళవారం సమావేశమై, వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాని కి ఇండోనేషియా నలు మూలల నుండి విభిన్న వర్గాల వారు పలువురు ఉత్సాహం గా తరలి వచ్చారు.

ఇండోనేషియా కు మరియు భారత దేశానికి మధ్య సన్నిహిత సాంస్కృతిక సంబంధాల ను గురించి మరియు నాగరకత సంబంధమైనటువంటి అంశాలను గురించి ప్రధాన మంత్రి తన ప్రసంగలో ప్రముఖం గా ప్రస్తావించారు. ఉభయ దేశాల మధ్య చిరకాలం గా కొనసాగుతున్నటువంటి సాంస్కృతిక పరమైన మరియు వ్యాపారపరమైన సన్నిహితత్వాన్ని ప్రముఖం గా ప్రదర్శించే ప్రాచీన "బాలి జాతర" సంప్రదాయాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. వివిధ రంగాల లో ఇండోనేషియా కు మరియు భారతదేశానికి మధ్య ఉన్నటువంటి సమానతల ను గురించి కూడా ఆయన నొక్కి చెప్పారు.

సముదాయం లోని సభ్యులు వారు వలసపోయిన దేశం లో కఠోర శ్రమ ద్వారాను, సమర్పణ భావం ద్వారాను విదేశాల లో భారతదేశం యొక్క స్థాయిని, గౌరవాన్ని ఇనుమడింప చేస్తున్నందుకు గాను

(మిగతా 2లో)

సింహగిరిపై ఘనంగా కార్తీక తదియారాధన

సింహాచలం, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం కార్తీక తదియారాధన ఘనంగా నిర్వహించారు.. ప్రతి యేట కార్తీకమాసం ముగింపు దశలో ఈ తదియారాధన నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.. అందులో భాగంగానే ఆలయ ఆస్థాన మండపంలో స్థానాచార్యులు టిపి రాజగోపాల్, పురోహితులు కరి సీతారామచార్యులు, ప్రధానార్చకులు ఇరగవరపు వెంకటరమణాచార్యులు తదితర అర్చక బృందం, వేద పండితులు ఈ పర్వదినం విశిష్టతను ప్రాముఖ్యతను, తెలియజేసారు.. అంతే కాకుండా ఆలయ అధికారులు, ఉద్యోగులు భక్తులందరికీ సహపంక్తి అన్న సమారాధన నిర్వహించారు.

అలయములో స్వామి పాదాల చెంత భోజన ప్రసాదం లభించడం తమ పూర్వజన్మ సుకృతంగా భక్తులంతా పేర్కొన్నారు.. కార్తీక మాసంలో వన సమారాధనకు తగ్గట్టుగా తది యారాధన నిర్వహించారని పలువురు కొనియాడారు.. ఈ సందర్భంగా భక్తులంతా తొలుత సింహాద్రినాధుని, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని దర్శించుకుని తరించారు.. తదియారాధనలో అప్పన్న ఉద్యోగులతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొనకమ్మని విందు

(మిగతా 2లో)

ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను కెరియర్‌గా మార్చుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను కెరియర్‌గా మార్చుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంధ్రవిశ్వవిద్యాలయాన్ని గ్లోబల్ యూనివర్సిటీగా నిలుపుతున్నామన్నారు. నేడు ఏయూలో 58 దేశాలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశించడం జరుగుతోందన్నారు. విద్య రంగాన్ని, పరిశ్రమలతో అనుసంధానించే ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. విద్యతో సమానంగా సృజనాత్మకత, కళలను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. వాస్తవిక సమాజంతో అనుసంధానం కావడం ఎంతో అవసరమన్నారు. విద్యలో నాణ్యతను పెంపొందించడానికి నిరంతరం కృషి జరుగుతోందన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఏయూతో కలసి పనిచేయడానికి ముందుకు రావడం దీనిని నిదర్శనమన్నారు.

డిజిఫాక్ సంస్థ సిఈఓ అమల్ రాజ్ మాట్లాడుతూ మనసుపెట్టి చదవాలన్నారు. ఇంజనీరింగ్‌లో నాలుగు సంవత్సరాల కాలం భవిష్యత్ జీవితానికి పెట్టుబడిగా నిలుస్తుందన్నారు. శాస్త్ర సంబంధ అంశాలను ప్రశ్నించడం, నేర్చుకోవడం ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలన్నారు. నైపుణ్యాలను పెంచుకుంటేనే అవకాశాలు లభిస్తాయనే వాస్తవం గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఏయూ ఇంకుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, డాక్టర్ రవి సరిపల్లి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఘనంగా భగవాన్ బిర్సా ముండా 148 వ జయంతి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం గంగవరం వై జక్షన్ మంగళవారం ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో వద్ద గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 148 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యవక్త గా అరకు జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి నారాయణమ్మ అరకు పార్లమెంట్ జిల్లా గిరిజన మోర్చా కుంజామ్ వెంకటేశ్వర్లు దొర. బీజేపీ ఎస్సి మోర్చా అరకు ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక ,బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యామగిరి అర్జున్, బీజేపీ గంగవరం మండల అధ్యక్షుడు పోతురాజు, పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన మొట్ట మొదటి గిరిజన యోధుడు

(మిగతా 2లో)

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కారాదు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కే.ఎస్.విశ్వనాథన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం జిల్లాలో అన్ని మండలాల తహశీల్దార్లతో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, రక్షణ, రెవెన్యూ సంబంధిత స్పందన అర్జీలు, హౌసింగ్, రీసర్వే, భూముల మ్యుటేషన్లు, యు ఎల్ సీ, 22 ఏ భూములు, భూ అజమాయిషీ తదితర అంశాలపై కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, తగు రక్షణ చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయిన వాటిపై ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి భూములను పరిరక్షించాలని తెలిపారు. అక్రమిత దారులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. స్పందనకు వచ్చే అర్జీలపై తహశీల్దార్లు దృష్టిసారించాలన్నారు. రైస్ కార్డులు డిజిటల్ సంతకం పెండింగ్ లేకుండా చూడాలన్నారు. భూముల హద్దు రాళ్ళ ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూ హక్కు, చుట్టాలు ఆధార్ లో ఈ కే వై సీ చేసి జారీ చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అర్డీవో హుస్సేన్ సాహెబ్, ప్రత్యేక ఉప కలెక్టర్లు వెంకటేశ్వరరావు, మాధవి తదితర అధికారులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త నిర్వహణపై జివిఎంసి కమిషనర్ ఆరా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త నిర్వహణ పక్కాగా జరగాలని జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-8, 95వ వార్డు పరిధిలోని సాయిగణేష్ నగర్, పాపయ్యరాజు పాలెం, సాయిబాబా గుడి, ఎన్ఎడి ఉడాలే-అవుట్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ ముమ్మన దేముడుతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని ప్రజలకు సూచించారు. వెంకట రాజు సాయిరాం సెసిడెన్సీ అపార్ట్మెంట్ వద్ద తడి పొడి చెత్త ఏ విధంగా పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నారని, సచివాలయ కార్యదర్శులు తడి పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నారా అని ఆరా తీసారు. కార్యదర్శులు యూజర్ చార్జీలపై దృష్టి సారించాలని ఆదేశించారు. వార్డులలో త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అయినందున ఇక్కడ రోడ్డు డ్రైన్లు నిర్మించవలసి వుంది, ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు అమర్చాలని, పందులు సంచారం అధికంగా ఉన్నందున వాటిని అరికట్టాలని, బహిరంగ ప్రదేశాలు చాలా ఉన్నందున ఆక్రమణలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్, అక్కడి ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, కమిషనర్ స్పందిస్తూ కొన్ని

(మిగతా 2లో)

సూపర్ స్టార్ కృష్ణ కన్నుమూత

సూపర్ స్టార్ కృష్ణ మంగళవారం తెల్లవారుజామున కన్నుమూసారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఒక హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా, స్టుడియో నిర్వాహకుడిగా తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న కృష్ణ మరణం అటు సినీరంగాన్నే కాక రాజకీయ రంగంలోని ప్రముఖులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తోంది. ఇక ఇప్పటికే కృష్ణ మృతిపట్ల పలువురు సినీ రంగ ప్రముఖులు, రాజకీయ రంగ ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

తాజాగా తెలంగాణ ప్రభుత్వం సినీ నటుడు కృష్ణ పార్థివదేహానికి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఈ మేరకు అధికారులకు సూచనలు చేశారు. ప్రస్తుతం నానక్‌రామ్ గూడ లోని కృష్ణ నివాసానికి ఆయన పార్థివ దేహం చేరుకుంది.

బుధవారం మధ్యాహ్నం కృష్ణ అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలపడంతో అభిమానుల సందర్శనార్థం కృష్ణ భౌతికకాయాన్ని సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం కి తరలించనున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో కృష్ణ పార్థివదేహాన్ని అభిమానుల సందర్శించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం అక్కడి నుండి బుధవారం ఉదయం పద్మాలయా స్టుడియోస్ కు తీసుకువస్తారు. అపై కొన్ని శాస్త్రోక్తంగా చేయాల్సిన కార్యక్రమాలను పూర్తిచేసి, మధ్యాహ్నం మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కృష్ణ సోదరుడు, నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు వెల్లడించారు.

ఇదిలా ఉంటే సూపర్ స్టార్ కృష్ణ మరణం పట్ల

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు: బొత్స

మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, త్వరలో జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుందని, పారదర్శకంగా, పక్షపాతరహితంగా నిర్వహించాలని కోరారు. ఈ ప్రక్రియపై ముందుగానే రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సభ్యుల కోరిక మేరకు మొక్కజొన్న పంటకు కూడా అవసరమైన ఎరువులను వెంటనే సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు అందరికీ అందేలా చూడాలన్నారు. ఒక సచివాలయం పరిధిలో రెండు గ్రామాలు ఉంటే, ఒక విడత ఒక గ్రామానికి, రెండో విడత రెండో గ్రామానికి వెళ్లి వైద్య సేవలను అందించాలని ఛైర్మన్ సూచించారు.

ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎం.అప్పారావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, డిఇఓ కె.వెంకటేశ్వరరావు, ఆర్‌విఎం పీవో డాక్టర్ స్వామినాయుడు, ఎపివిఎంసి పిడి పివిఎన్ లక్ష్మీనారాయణ, పశు సంవర్ధకశాఖాధికారి డాక్టర్ వైవి రమణ, డిపిఓ నిర్మలాదేవి, డిప్యూటీ సిఈఓ కె.రాజ్‌కుమార్, జెడ్‌పిటిసి వాకాడ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధన్నాన జనార్దన్, తాశీల్దార్ తాడ్తి గోవింద, ఎంపిపిలు గొర్లి భాస్కరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండోనేషియాలోని బాలిలో ప్రధాని ప్రసంగం

వారిని ప్రశంసించారు. భారతదేశం-ఇండోనేశియా సంబంధాల లో సకారాత్మక పురోగతి ని గురించి, అంతేకాకుండా ఆ సంబంధాన్ని బలపరచడం లో భారతీయ సముదాయం సభ్యులు పోషిస్తున్న కీలక పాత్ర ను గురించి కూడా ఆయన మాట్లాడారు.

భారతదేశం యొక్క వృద్ధి గాథ ను గురించి, భారతదేశం యొక్క కార్యసిద్ధుల ను గురించి మరియు డిజిటల్ టెక్నాలజి, విత్త రంగం, ఆరోగ్యం, టెలికమ్యూనికేశన్స్ మరియు అంతరిక్ష వంటి వివిధ రంగాల లో భారతదేశం వేస్తున్న గొప్ప ముందంజల ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. ప్రపంచం యొక్క రాజకీయ ఆకాంక్ష లు, ప్రపంచం యొక్క ఆర్థిక ఆకాంక్ష లు మరియు స్వయం సమృద్ధ భారతదేశం యొక్క దృష్టి కోణం అనేవి అభివృద్ధి విషయం లో భారతదేశం అనుసరిస్తున్న మార్గసూచి లో భాగం గా ఉన్నాయని, ఈ మార్గ సూచి ప్రపంచ హితం తాలూకు స్ఫూర్తి ని ఇముడ్చుకొందని కూడా ఆయ అన్నారు.

తదుపరి 'ప్రవాసీయ భారతీయ దివస్' సమ్మేళనం 2023వ సంవత్సరం లో జనవరి 8వ తేదీ మొదలుకొని 10వ తేదీ వరకు మధ్య ప్రదేశ్ లోని ఇందౌర్ లో జరుగుతుందని, ఆ సమ్మేళనానికి హాజరు కావాలని, ఆ తరువాత గుజరాత్ లో నిర్వహించే గాలిపటాల ఉత్సవం లో కూడా పాల్గొనాలని సముదాయం సభ్యుల ను మరియు ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా ను ప్రధాన మంత్రి ఆహ్వానించారు.

సింహగిరిపై ఘనంగా కార్తీక తదియారాధన

భోజనం(అన్న ప్రసాదం) గావించారు.

కాణిపాకం ఈనేరు ఘనసత్కారం: కార్తీక తదియారాధన కార్యక్రమంలో కాణిపాకం ఆలయ ఇఓ ఎ.వెంకటేష్ దంపతులు పాల్గొన్నారు..

తొలుత ఆయన స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.. ఈ సందర్భంగా అప్పన్నధర్మకర్తల మండలి సభ్యులంతా ఘనంగా సత్కరించారు.. ఆయా కార్య క్రమాల్లో ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి అనంద్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు ఆలయ పర్యవేక్షకులు పిల్లా శ్రీనివాస్ నరసింహ రాజు పి ఆర్ ఓ నాయుడు ఆలయ ధర్మ కర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, దినేశ్ రాజ్, దొడ్డి రమణ, సతీష్ కృష్ణమూర్తి పాత్రుడు, పద్మ రాజేశ్వరి,రామలక్ష్మి, శ్రీదేవి వర్మ, నరసింహమూర్తి శ్రేష్ఠరత్నం గేదల వరలక్ష్మి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భగవాన్ బిర్సా ముండా 148 వ జయంతి

బిర్సా ముండా అని, జల్, జమిన్, జంగల్ ప్రధాన నినాదాలు గా గిరిజన ప్రజల్లో పోరాట స్ఫూర్తి నీ అయన నింపారని, దేశం కోసం, హిందూ ధర్మం కోసం కేవలం 25 సంవత్సరాల వయసు లోనే ప్రాణ త్యాగం చేసారని అయన జీవిత విశేషాలు విద్యార్థులకు తెలిపారు, నవంబర్ 15 నీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం జనజాతి (గిరిజన)గౌరవ దినాన్ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు, ఈ కార్యక్రమం లో వనవాసి కళ్యాణ్ ఆశ్రమ ప్రతినిధులు ప్రతినిధులు. మడకం శ్రీనివాసు, ఈశ్వర్రెడ్డి, బి అబ్బాయి రెడ్డి, విద్యా విహార్ కార్యకర్తలు బాపనమ్మ,భారతి, వసంత కుమారి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

తీడీ, పాడి చెత్తే నిర్వహణపై జివిఎంసి కమిషనర్ ఆరా

పనులు వార్డు అభివృద్ధి పథకంలో ఉన్నాయని, మరి కొన్ని టెండర్ దశలో ఉన్నాయని, ఇంకా మిగిలిన సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.లీల్లి శాస్త్రి, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎసిపి ఐ వి రమణ మూర్తి, కార్య నిర్వాహక ఇంజనీరు సంతోష్, ఎఎంఓహెచ్ సత్యనారాయణ, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్టార్ కృష్ణ కన్నుమూత

ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్ తమిళిపై సౌందరరాజన్ కూడా కృష్ణ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలుగు సినిమా రంగంలో కృష్ణ అందించిన సేవలు మరువలేనివని ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. ఆయన మరణం ఆత్మతత విచారకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని కోరుకున్నాను అని తెలిపారు. కృష్ణ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

9 వార్డులో గడప గడపకు కార్యక్రమానికి విశేష స్పందన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9వ వార్డు హనుమంతు వాక కొండవాలు ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కర మాని విజయనిర్మల కొండవల ప్రాంతం లో ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికీ వివరించారు. కొండవల ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరికీ త్వరలోనే శాశ్వత భూహక్కు, కల్పించే విధంగా ప్రభుత్వంకి విజ్ఞప్తి తెలియజేశామని ప్రభుత్వం కూడా పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరిం చేందుకు సానుకూలంగా ఉందని ఈ మధ్యకాలంలోనే కొండవల ప్రాంతానికి రక్షణ కూడా కట్టేందుకు శంకుస్థాపన కూడా నిర్వహించాలని అన్నారు ఈ పనులు పూర్తయిగానే రాష్ట్ర ప్రభుత్వం పంచ గ్రామాల భూ సమస్య పరిష్క రించేందుకు పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆర్పీలు, వైసిపి కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలి

గాజువాక, (విశాఖ సమాచారమ్): విశాఖ పట్నం జీవీఎంసీ కమిషనర్ రాజా బాబు ని బిజెపి ఎంపి జివిఎల్ నరసింహా రావు ,బిజెపి మాజీ శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు గాజువాక బిజెపి కో ఆర్డినేటర్ కేవిఎంఆర్ , దిలీప్ వర్మ ఇతర పార్టీ సహచరులతో పాటు కలిసారు.

ప్రధాన మంత్రి అవాస యోజన పథకం క్రింద నిర్మించబడిన టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని, సుమారు విశాఖ జిల్లాలో ముప్పై వేలకు పైగా గల డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలను మరింత శక్తి వంతం గా తీర్చిదిద్దే విధంగా పని చేయాలని ప్రధాని మోడీ సూచన మేరకు వారు చిన్న పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందుటకు అవసరమైతే బ్యాంకుల నుండి సహాయం అందేవిధంగా తాను చొరవ తీసుకుంటానని జివిఎల్ తెలియ చేసారు.ప్రధాన మంత్రి స్వానిధి పదకం క్రింద తోపుడు బండ్ల వ్యాపారులకు అంద చేసే ఋణ సహాయం అందరికీ అందే విధంగా,తిరిగి చెల్లించిన వారికి మరింత ఎక్కువ మొత్తం రుణాలను అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని,పథకం క్రింద రుణాలు అవసరమైన వారికి బ్యాంకులు, కేంద్ర సంస్థల సహాయం విషయంలో తాను చొరవ తీసుకుంటానని ఎంపి జివిఎల్ జివిఎంసి కమిషనర్ గారికి తెలిపారు. సానుకూలంగా స్పందించిన జీవీఎంసి కమిషనర్ రాజాబాబు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

ఎన్ సి ఎస్ బకాయిలు చెల్లింపు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం పరిధిలో లచ్చయ్యపేట ఎన్ సి ఎస్ చక్కెర కర్మాగార యాజమాన్యం చెరకు రైతులకు చెల్లింపు చెల్లింపు చేయాల్సిన మిగులు చెరకు బకాయిలు రూ.3,87,60,894 లకు జిల్లాకలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం ఆమోదం తెలియజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వెంటనే పెడబోగిల స్టేట్ బ్యాంకులో 1,111మంది రైతుల బకాయిల మొత్తం డబ్బులకు సంబందించి చెక్కులను సీతానగరం తహశీల్దార్ రమణ, మగర్ కేన్ డిప్యూటీ కమిషనర్ సంతకాలు చేసి జమచేశారు.2019 - 20, 2020 - 21 గానుగ సీజన్లో చెరకు రైతులకు యాజమాన్యం 16కోట్ల 84లక్షల 88 వేల 385 రూపాయలు బకాయిలు ఉండగా రైతు సంఘాలు, రైతులు ఆందోళన చేయడం, ఆర్ ఆర్ యాక్టు అమలుచేయాలని అధికారులు నిర్ణయించడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో ఏడాది ఫిబ్రవరి 9న వేలంపాట జరగడం, బొబ్బిలికి చెందిన ధాత్రి రియల్ ఎస్టేట్ అండ్ డవలపర్స్ సంస్థ 20కోట్ల 5 లక్షల రూపాయలకు ఎన్ సి ఎస్ భూములను వేలంలో దక్కించుకోవడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూఅధికారి జె. వెంకటరావు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. మొదటి విడతగామే నెలలో 9 కోట్ల 20 లక్షల రూపాయలు చెల్లింపు చేశారు. రెండో విడతగా జూన్ నెలలో 3 కోట్ల 87 లక్షల 60 లక్షల 894 రూపాయలను చెల్లింపుచేయగా మిగిలిన బకాయిల మొత్తం మూడో విడతగా 3 కోట్ల 87 లక్షల 60 వేల 894 రూపాయలను మంగళవారం బ్యాంకులో జమచేశారు. చెరకు రైతులకు రావాల్సిన బకాయిలు పూర్తిగా అందటంపట్ల చెరకు రైతు సంఘం నేతలు, రైతులు హర్షం వ్యక్తంచేశారు. చిన్న,, సన్నకారు రైతులకు బకాయిలు చెల్లించడం ఎంతో ఆనందంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

డిసెంబర్ నాటికి లక్షా యాభై వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులు కు అందించాలని లక్ష్యం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): డిసెంబర్ నాటికి లక్ష ఏభై వేలు గృహాలు లబ్ధిదారులు కు అందించడమే లక్ష్యం అని టిడ్కొచైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ అన్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యటనలో భాగంగా సి.ఆర్.డి.ఏ.పరిధిలో ఎనిమిది నిర్మాణ ప్రాంతాలలో జరుగుతున్నటువంటి గృహ నిర్మాణ పనులను సి ఆర్ డి ఏ అధికారులు టిడ్కో ఇంజనీర్ల డైరెక్టర్ ల తో కలిసి పర్యటించడం జరిగింది . ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తము మీద డిసెంబర్ 21 వ తారీఖు 2022 నాటికి వివిధ కార్పొరేషన్లు మునిసిపాలిటీ లలో సుమారుగా 1.50 లక్షల టిడ్కో గృహ ప్రవేశాలకు సంబందించి చేయబోతున్నటువంటి ముందస్తు కార్యాచరణను గురుంచి సంబందిత టిడ్కో ఇంజనీరింగ్ అధికారులతో చర్చించడం జరిగింది. సి.ఆర్.డి.ఏ పరిధిలో 8 ప్రాంతాలలో నిర్మాణం జరుగుతున్నటువంటి 5024 టిడ్కో ఇళ్లకు సంబందించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంబందిత ఇంజనిరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు ఏజేన్సీ సిబ్బందికి తెలియజేయటం జరిగింది.ఇప్పటికే రాష్ట్రంలో గత మూడు నెలల్లో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ గ్రేటర్ విశాఖపట్నం లో మొదలగు ప్రాంతాలలో ఇప్పటికే సుమారుగా ఏభై వేలు గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ నవంబర్ డిసెంబర్ నెలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ది (ఎస్ టి పి) ఇన్ఫ్రాస్ట్రక్చర్ (రోడ్లు మంచినీటి డ్రైనేజి ఎలక్ట్రికల్) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశించడమైనది. లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో సి ఆర్ డి ఏ డివిజినల్ అధికారులుటిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్స్ రాఘవరావు నాగేశ్వరమ్మ టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ చిన కోటేశ్వర రావు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాదరావు సి.ఎల్.టి.సి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు రైస్ మిల్లర్లు కృషి చేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు రైస్ మిల్లర్లు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ రైస్ మిల్లర్లను కోరారు.

కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం మధ్యాహ్నం జేసీ ఎస్.ఇలక్కియ.. పౌరసరఫరాల శాఖ అధికారులు, రైసు మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సమర్పించాల్సిన బ్యాంకు గ్యారంటీలను సకాలంలో చెల్లించాలని జేసీ ఇలక్కియ తెలిపారు. ధాన్యం సేకరణలో అవసరమైన గోనె సంచులను కూడా భరోసా కేంద్రాలకు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో క్షేత్రస్థాయిలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జేసీ ఇలక్కియ ఈ సందర్భంగా రైస్ మిల్లుల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఎం సివిల్ సప్లయ్ డి.పుష్పమణి, డీఎస్వో డి.చాముండేశ్వరి, వివిధ రైస్ మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

బుధవారం 16-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. అష్టమి పూర్తి
నక్షత్రం : ఆశ్లేష సా. 06.55
వర్జ్యం : ఉ. 06.26 ల 08.12

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

అల్టీవో వీర్రాజు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత సర్వే

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టరు వారి ఆదేశాల మేరకు ఈ రోజు అనకాపల్లి జిల్లా లోని నర్సింగపల్లి, యు జ పేట, పెద్దపల్లి, ధర్మవరం, పెనుగొల్లు, గోకులపాడు, ఉపమాక, వెంపాడు, ఉద్దంతపురం, నామవరం, సీతారామ పురం, పి ఎల్ పురం జంక్షన్ ల వద్ద గతంలో జరిగిన ప్రమాదాలకు కారణాలు, ఇప్పటికే తీసుకున్న చర్యలు, తీసుకోవలసిన చర్యలు కొరకు రోడ్ భద్రతా సర్వే నిర్వహించడం జరిగింది.... ఈ సర్వే వివరాలను ఈ శుక్ర వారం జరగనున్న జిల్లా రోడ్ భద్రతా కమిటీ సమావేశంలో చర్చించడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి వీర్రాజు తెలిపారు... ఈ సర్వే లో కె.ప్రవీణ్ కుమార్, డి ఎస్ పిలి ఎస్ వి ఆర్ మూర్తి, వెహికల్స్ ఇన్స్పెక్టర్‌లు విద్యాసాగర్, డి ఈ ఈ, ఆర్ అండ్ బిబి అశోక్ కుమార్, నేషనల్ హైవే అథారిటీ పాల్గొన్నారు

భవన నిర్మాణ వ్యర్థాలు వేసేవారిపై చర్యలు చేపట్టండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భవన నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై దృష్టి కేంద్రీకరించి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆమె ఛాంబర్లో పట్టణ ప్రణాళిక అధికారులు సురేష్, ఇతర పట్టణ ప్రణాళిక అధికారులుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో రహదారుల ప్రక్కన ప్రభుత్వ, ప్రైవేటు ఖాళీ స్థలాలలో విచ్చల విడిగా భవన నిర్మాణ వ్యర్థాలను వేస్తున్న వారిని గుర్తించి వారిపై చర్యలు చేపట్టాలని, అవసరమైన వ్యర్థాలు అరికంగా పడే ప్రదేశాలలో సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే నగరంలో ఆక్రమణలు, అనధికార కట్టడాలపై దృష్టి సారించాలని, ప్లానుకు విరుద్ధంగా నిర్మిస్తున్న కట్టడాలను గుర్తించి, వాటి నిర్మాణాలను ఆపాలని, లేదా తొలగించాలని ఆదేశించారు.

సంతూర్ ఆరెంజ్ కాత్తి-బ్రాండ్ అవేతాన్‌ని మళ్ళవిడుదల చేసింది 'యవ్వనంగా కనిపించే చర్మం లుక్'కి తాజా టేక్‌తో వస్తోంది

జాతీయం, (విశాఖ సమాచారమ్): సంతూర్, విప్రో కన్స్యూమర్ కేర్ & లైటనింగ్ బ్రాండ్ ఫ్లాగ్‌షిప్ దాని క్లాసిక్ చదనం మరియు పసుపు ఉన్న సబ్బు, సంతూర్ ఆరెంజ్ రిలాంచ్‌ని ప్రకటించింది. ఈ రిలాంచ్ "యవ్వనంగా ఆలోచించండి"తో సరికొత్తగా మరియు యువ వినియోగదారులకు కనెక్ట్ అవ్వడానికి తాజాదనంతో వస్తోందిఇ ఉత్పత్తి అప్‌గ్రేడ్ ఇంకా కొత్త ప్యాకేజింగ్, మెరుగుపడ్డ సువాసన, మరియు ఉత్తమమైన తేమదనంతో వస్తోంది.

ఈ సువాసన చందనం మరియు పసుపులోని మంచితనం ద్వారా ప్రేరణ పొంది సంతూర్ సాన్పి పట్టుకుంటుంది. అధికమైన సహజంగా ఉండే తేమ ప్రయోజనాలతో, ఈ ఉత్పత్తి విలాశాన్ని, స్నానం చేయడంలోని హాయైన అనుభవాన్ని మరియు తరువాత మెరిసే, మృదువైన చర్మాన్ని ఇస్తుంది.

బోల్డ్ ట్రాన్సిషన్‌కి సంకేతం ఇస్తూ, "యవ్వనంగా ఆలోచించండి" ప్రచార సాధారణ మూసబారు తనాని విడగొట్టి మరియు స్త్రీ యొక్క గుర్తింపుకి దీఘకాలం-నిలిచే గోచరతలను లక్ష్యంగా చేసుకుంది.

విశాఖ సమాచారమ్

బుధవారం 16-11-2022

నరేంద్ర మోదీపై రఘురామ్ రాజన్ ప్రశంస

ఏ దేశ ప్రభుత్వమైనా మొదట చేయాల్సింది తమ దేశ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం గావించడం,రుణ విముక్తి గావించడం,దేశ జి.డి.పిని పెంచుకోవడం, అంతర్జాతీయ స్థాయిలో తన దేశాన్ని నిలబొక్కుకునే విధంగా చేయడం,ఇంటా,బయట శత్రువులను అణచి వేయడం, సైనికపాటవాన్ని ,పటాలాన్ని పెంచుకోవడం మరియు అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకో వడం.

ఈ విషయాలలో నరేంద్ర మోదీ రాకపూర్వం భారత్ యెలా ఉండింది వచ్చాక ప్రస్తుతం ఎలా వుంది?అని బేరీజు వేసుకున్నప్పుడే అతడి పాలనా దక్షత దేశ ప్రజలకు అర్థమవుతుంది.వారు 2014 మే 26 వ తేదీన మన్మోహన్ సింగ్ నుండి 14 వ భారతదేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.

మన్మోహన్ సింగ్ నేతృత్వములోనున్న యూ.పి.ఏ ప్రభుత్వ హయాములో అగస్టు,29,2013 నఈ దేశ మీడియా ఒక సంచలన వార్త ప్రచురించింది.

అది అంతర్జాతీయ స్థాయిలో మన భారతదేశ ప్రతిష్టను దిగజార్చింది.అదేమంటే అప్పటి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి ఆనంద్ శర్మ దేశములోని 5 లక్షల 57 వేల కిలోల బంగారములో 5 లక్షల కిలోల బంగారాన్ని తీసివేయాలని నిర్ణయిం చింది. అంటే 90% గోల్డ్ కార్పస్ ను తనఖా పెట్టాలని నిర్ణయించిందన్న మాట.ఈ వార్త మన దేశ ఆర్థిక పరిస్థితి యెంత క్లిష్ట స్థితిలో ఉందో చెప్పకనే చెబుతుంది.ఆర్థిక నిపుణుడని సర్టిఫికేటు పొందిన మన్మోహన్ సింగ్ పది సంవత్సరాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను యెంత దిగజార్చారో తెలుస్తుంది.

అప్పుడు మనదేశ గోల్డ్ కార్పస్ నిల్వలు కేవలం 5 లక్షల 57 వేల కిలోలు మాత్రమే .అప్పుడు పది గ్రాముల బంగారం ధర రూ.27,750లు. అంటే,మొత్తం బంగారం విలువ రూ.1.38 లక్షల కోట్లు.

ఈ వార్త ప్రచురించ బడ్డాక దేశప్రజలు అగ్రహీరగ్రులై,అభద్రతకు గురై ఒత్తిడికి లోనయ్యారు.అప్పుడు వాణిజ్య శాఖ మాత్యులు ఆనంద్ శర్మ తన ప్రతిపాదనను ఉపసంహరించుకొని తన అభిప్రాయాన్ని మీడియా తప్పుగా ప్రచురించిందని,సవరణ వివరణనిచ్చారు.

ఆ తరువాత రెండు,మూడు సంఘటనలతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ కుదేలయింది.అంతర్జాతీయంగా భారతదేశ పరువు పోతుందని బంగారాన్ని కుదువబెట్టే చర్యను మానుకొన్నారు.

మరి ఆర్థిక దుస్థితినుండి బయట పడడానికి మన్మోహన్ సింగ్ నేతృత్వములోని యూ.పి.ఏ. ప్రభుత్వము చేసిన పని అప్పు చేయడం.అదే,విదేశీ కరెన్సీ,నాన్ రెసిడెంట్ డిపాసిట్ ద్వారా 25బిలియన్ల రుణాలుం32.32 బిలియన్ల (రూ2.23లక్షల కోట్లు)రుణం తీసుకొంది.

మోదీ అధికారములోకి వచ్చేనాటికి 5 లక్షల 57 వేల కిలోల బంగారము మరియు 2.23 లక్షల కోట్ల రుణమున్నది.

ఆ రుణాన్ని వడ్డీతో సహా మోదీ ప్రభుత్వం చెల్లించింది.

బంగారం నిల్వలను 5.57 టన్నులనుండి 148 టన్నులకు పెంచారు.

30 వ జూన్ 2021 నాటికి దేశంలో బంగారం నిల్వలు 705 టన్నులయ్యాయి.

??తమ కాంగ్రెస్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాములో జరిగిన దివాలాకోరు ఆర్థిక వ్యవస్థను కప్పిపుచ్చి రాహుల్ గాంధీ కాంగ్రెస్ మరియు కమ్యూనిస్టు పార్టీలకు వత్తాసు పలికే %బ్ఎవఅం ఎవఎఱుఱ% సైకోఫాంటిక్ జర్నలిస్టులు ప్రధాని నరేంద్ర మోదీ దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని నిరంతరం దుఃఖం నటిస్తున్నారు.

1. అప్పటి ఆర్బిఐ గవర్నర్ రఘురామ్ రాజన్ యొక్క ఈ లిఖ్పుకలెవి చదవండి.

2. మోదీ ప్రభుత్వం ఆ రుణాన్ని తిరిగి చెల్లించింది. దీన్ని ధృవీకరించడానికి ఈ లింక్‌పై క్లిక్ చేసి ని చదవండి.

కాంగ్రెస్, కమ్యూనిస్టు మున్నగు పార్టీల తప్పుడు ప్రచారాలను తెలుసుకొని అర్థం చేసుకోండి.

కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా మేలుకోండి.

స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటి వరకు యెవరూ చేయలేని పనిని నరేంద్ర మోదీ ఈ 7 ఏళ్లలో చేశారు. తప్పక చదవండి, మధ్యలో ఎక్కడైనా వదిలేస్తే, మీ కళ్ళు మూసుకుపోతాయి, కాబట్టి ఖచ్చితంగా పూర్తిగా చదవండి.

తొలి విజయం:మన దేశాన్ని 200 ఏళ్ల పాటు బానిసలుగా మార్చిన బ్రిటన్ దేశములో జరిగిన 53 కామన్ వెల్త్ దేశాల సమావేశంలో నరేంద్ర మోదీగారు జనరల్ ప్రెసిడెంట్ అయ్యారు.దీనికి ప్రతి భారతీయుడు గర్వించాలి.మరియు అతడి వక్తృత్వం వినాలం కావాలి.

రెండవ విజయం: యుఎన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో భారత్‌కు భారీ విజయం లభించింది, అందు సభ్యుడగుటకు 97 ఓట్లు అవసరం,కాగా మనకు 188 ఓట్లు వచ్చాయి.ఇది చూశాక ,భారత ప్రజలు నరేంద్ర మోదీ విదేశాలకు ఎందుకు వెళ్ళాడని ఇంకా అడుగుతారా?

మూడవ విజయం:ప్రపంచంలోని 25 అత్యంత శక్తివంతమైన దేశాల జాబితా విడుదలైంది.అందు భారత్ ఉండడం,పాకిస్తాన్ లేకపోవడం గర్వం కాదంటారా?

నాల్గవ విజయం:మన జిఎస్టీ నెలవారీ పన్ను వసూళ్లు 1 లక్ష కోట్లకు చేరుకొంది.ఇది రైల్వే ప్లాటుఫామ్ పైన టీ అమ్మిన నరేంద్రమోదీ ఆర్థశాస్త్ర పరిమళం కాదా?

ఐదవ విజయం:సూతన సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో అమెరికా మరియు జపాన్‌లను వెనక్కి నెట్టి భారతదేశం రెండవ స్థానానికి చేరుకుంది.

ఆరవ విజయం:2017-18లో సౌరశక్తి ఉత్పత్తి రెండింతలయింది.దీన్ని చూసి చైనా, అమెరికాలు కంగుతిన్నాయి.

సొంత ఇంటి కల నిజం చేసిన ప్రభుత్వం మాదే: డిప్యూటీ సీఎం

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆశేష జనవానికి అండగా నిలుస్తున్నాము, కాబట్టే గడప గడపకు ఆదరిస్తున్నారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు.

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం ముషిడిపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని శివారు గ్రామాలు రావాడపాలెం, కొల్లిపేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి & పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు.స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించిన మంత్రి.ఇంటింటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు, డ్రైనేజి, సి.సి రోడ్డును పర్యవేక్షించడం జరిగింది.

సొంత ఇంటి కల నిజం చేసిన ప్రభుత్వం మాదే.. డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు.

దేవరపల్లి (మం), ముషిడిపల్లి గ్రామంలో జగనన్న కాలనీని పరిశీలించిన మంత్రి.

గ్రామాల్లో ఉన్న పేద వారి సొంత ఇంటి కల నెరవేర్చిన ప్రభుత్వం వైసీపీనేనాని పంచాయతీరాజ్ మంత్రి అన్నారు.పేదలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయి. అందుకే అడుగడునా అడ్డుపడుతూ తప్పుడు కథనాలు స్పృష్టిస్తున్నారు.లబ్ధదారులతో మాట్లాడి ఇళ్ళ నిర్మాణ పనుల అరాతీశారు.

రచయిత గొంతిన రంగబాబుకు సాహితీ పురస్కారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులుబల్లా నాగభూషణము ఆధ్వర్యంలో స్థానిక శాఖవీధి ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రముఖ కథా రచయిత గొంతిన రంగబాబును సిద్ధార్థ కల్చరల్ ఆత్మీయ సాహితీ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై ఏ.రాములమ్మ పాల్గొని సరస్వతి దేవి చిత్ర పటానికి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. గ్రంథాలయాధికారి శ్రీ కె.శ్రీనివాస రావు ముఖ్య అతిథి రాములమ్మ మాట్లాడుతూ రంగ బాబు రచించిన కథలను ఎన్నో బహుమతులు వచ్చాయనిఅలాగే వారు వ్రాసిన అన్ని కథలు సామాజిక స్పృహ..మంచి సందేశాన్ని చ్చేవిగా ఉంటాయని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు సిద్ధార్థ సోషల్ సర్వీస్, అండ్ కల్చ రల్ అసోసియేష న్ అధ్యక్షులు బల్లా నాగభూష ణము మాట్లాడుతూ రంగ బాబు జీవిత భీమా శాఖ లో ఒక ప్రక్క తన ఉద్యోగ భాధ్యతలు నిర్వహిస్తూ..ప్రవృత్తి లో భాగముగ ఒక కథారచయితగా ఇప్పటికే ఎన్నో కథలను వ్రాయటం అవి అనేక దిన,వార,మాస పత్రికల లో ప్రచురించ బడటం ఎంతో హర్షించ దగ్గ విషయం అని అన్నారు..ఈ గ్రంథాలయ వారోత్సవాల చేదుకల లో ఈ మా సంస్థ సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేయడం ఎంతో ఆనందముగ ఉందని అన్నారు. సిద్ధార్థ అసోసియేషన్ కార్యదర్శి ఉజ్జి సత్యనారాయణ,సహాయ కార్య దర్శి అల్లాడ శ్రీనివాసరావు..అనకాపల్లి సాహితీ మిత్రుల సాహితీ సంస్థ కవులు డాక్టర్.యిమ్మిడి శెట్టి చక్రపాణి, కొయిలాడ రామ్ మోహనరావు,బుద్ధ పీరు నాయుడు, కె.ఎన్.ఇ. శ్రీనివాస రావు, కోరాడ అప్పల రాజు,వజ్రపు త్రినాథ రావు,రచయిత్రి పి.అమర జ్యోతి గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు..

సూపర్ స్టార్ కృష్ణ మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ సినీనటులు సూపర్ స్టార్ కృష్ణ ఆకస్మిక మృతికి చింతిస్తూఅనకాపల్లి సినీ హీరోల అభిమానుల ఐక్యవేదిక,సూపర్ స్టార్ కృష్ణ అభిమాని అళ్ల మాధవ ఆధ్వర్యంలో స్థానిక గవరపాలెం పార్కు,సెంటర్,సోదర సంక్షేమ సమితి ఆఫీస్ వద్ద అభిమానుల సమక్షంలో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర నాగార్జున ఫాన్స్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర, అనకాపల్లి పట్టణ వై యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నేత కొణతాల మురళి కృష్ణ ,అంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ కన్వీనర్ పి.చందు, పి.కుమార్ రాజా, మళ్ల సూరిబాబు,బుద్ధ భగవాన్,రవికుమార్,బుద్ధ శ్రీను,పెంటకోట సత్యనారాయణ, కుమార్,కాంగ్రేగుల శ్రీను,పెంటకోట శ్రీను తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కొణతాల మురళి ,మళ్ల సురేంద్ర మాట్లాడుతూ..సినిమా స్కోప్,70యం యం చిత్రాల్లో వెండి తెరకి పరిచయం చేసిన సాహస నటుడు కృష్ణ అనిసుదీర్ఘకాల సినీ చరిత్రలో ఎక్కడా చెడ్డ పేరు, ఏ ఆరోపణలు లేకుండా అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన చిత్రాలు, చేసిన పాత్రలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. నేటితరం సినీ నటులతో పాటు అందరికీ ఆయన జీవితమే ఆదర్శం అన్నారు.కృష్ణ ఆకాలమరణం తెలుగు సినిమా పరిశ్రమకు తీరని లోటని అన్నారు.

శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం పరమేశ్వరి పార్క్ సెంటర్ వద్దనున్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రారంభించారు. కార్తీక్ మాసంసందర్భంగా ప్రతి సంవత్సరం భక్తులకు అన్న సమారాధన చేయడం ట్రస్టీ పాలిమేర నాయుడు వారి సోదరులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమైన నాగ జగదీష్ అన్నారు.అంతకుముందు జగదీష్ స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. 8 వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా శ్రీవారి సేన అధ్యక్షురాలు దాడి రాజేశ్వరి వారి సభ్యులుభక్తులకు సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ధనాల విష్ణు చౌదరి, కడీమిశెట్టి నరసింగ రావు, కుప్పిలి జగన్ ,మల్ల గణేష్ ,మారిశెట్టి శంకర్రావు ,కాంగ్రేగుల సత్యనారాయణ, బొడ్డేట అప్పారావు, దివిని అప్పారావు, కొణతాల బాల ,చదరం శివ, బుద్ధ మహాలక్ష్మి నాయుడు బుద్ధ విశ్వనాథం ,బుద్ధ భువనేశ్వరరావు, వేగి కృష్ణ ,కర్రి మల్లేశ్వరరావు ,విల్లూరి రమణబాబు ,కర్రి కళ్యాణ, కర్రి మహాలక్ష్మి నాయుడు, విల్లూరి మాధవరావు, పెంటకోటమదన్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజు ఘనంగా కోటి తులసిపత్రి, కుంకుమ పూజలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం లో ఉన్నశ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో కోటి తులసి పత్రి పూజ కోటి కుంకుమ అర్చనలు మంగళవారం ఐదవ రోజు మంగళవారం వైభవంగా జరిగాయి. యాగశాల వద్ద అలివేలు మంగ పద్మావతిసమేత శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలు భక్తులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రముఖ శిల్పకారుడు విల్లూరు పరమేశ్వరరావు ఈ విగ్రహాలకు రూపకర్త. అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ, వెంపరాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక దంపతులిచే కోటి తులసి అర్చన, కోటి కుంకుమ పూజలు ఈనెల 10న ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అధ్యక్షులు బొడ్డేట సన్యాసినాయుడు కార్యదర్శి బుద్ధ రమణాజి కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ ,,అళ్ల రామలక్ష్మీపర్షింగరావు,పెంటకోట బాలకృష్ణ,పెంటకోట ఉమామహేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు అధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మగారు, పాండురు సూర్యనారాయణ మూర్తి . శేషు తేజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తిలకించేందుకు నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

ఆధార్‌తో యాక్టివేషన్ ఎనేబుల్ చేసిన యాప్‌గా ఫోన్ పే ఘనత

ఇండియా, (విశాఖ సమాచారమ్): ఆధార్ ఆధారిత ఓటీపీ ఆథెంటికేషన్ ద్వారా యూపీఐ ఎనేబుల్ చేసుకునే సదుపాయాన్ని కల్పించామని భారతదేశపు సుప్రసిద్ధ ఫిన్‌టెక్ వేదిక ఫోన్ పే నేడు ప్రకటించింది. తద్వారా ఆధార్ ఆధారిత యూపీఐ ఆన్‌బోర్డింగ్ విధానాన్ని ప్రారంభించిన మొదటి యూపీఐ టీపీఏపీ యాప్‌గా ఫోన్ పే నిలిచింది. దీని ద్వారా కోట్ల మంది భారతీయులు ఇప్పుడు మొదటిసారిగా సులభంగా, సురక్షితంగా యూపీఐ వాతావరణంలో భాగమవుతారు.

ఇదివరకటి యూపీఐ ఆన్‌బోర్డింగ్ విధానంలో, యూపీఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా యూపీఐ పిన్ సెటప్ చేయడానికి చెల్లుబాటయ్యే డెబిట్ కార్డ్ అవసరం తప్పనిసరిగా ఉండేది. దీని వల్ల పెద్ద సంఖ్యలో డెబిట్ కార్డ్ లేని భారతీయ బ్యాంక్ ఖాతాదారులకు యాక్సెస్ లభించలేదు. యూపీఐ కోసం ఆధార్ ఆన్‌బోర్డింగ్ విధానం ద్వారా వాళ్లందరికీ మార్గం సుగమమవుతుంది. డిజిటల్ పేమెంట్‌ల సౌలభ్యం ప్రయోజనాలు, అనుకూలతలను అప్పుడు దూమైన వాళ్లందరూ అనుభవించనున్నారు.

సరికొత్త విధానంలో, ఫోన్ పే యాప్‌లో యూపీఐ ఆన్‌బోర్డింగ్ కోసం ఆధార్ ఈ-కెవైసి భాగంగా మారనుంది. ఈ ఆప్షన్‌ను ఎంచుకున్న వినియోగదారులు, ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను ప్రారంభించడానికి వారి ఆధార్ నంబర్‌లోని చివరి 6 అంకెలను ఎంటర్ చేస్తే సరిపోతుంది. తర్వాత ఆథెంటికేషన్ ప్రక్రియను పూర్తి చేయడంలో భాగంగా వారికి యూఆర్ఏఎన్ నుండి, వారి బ్యాంక్ నుండి ఓటీపీ వస్తుంది. ఇది పూర్తయ్యాక, ఫోన్ పే యాప్‌లో పేమెంట్‌లు, బ్యాలెన్స్ చెకింగ్‌లు లాంటి అన్ని రకాల యూపీఐ ఫీచర్‌లను వినియోగదారులు యాక్సెస్ చేసుకోగలుగుతారు.

ఈ కొత్త విధానం ప్రారంభం గురించి ఫోన్ పే పేమెంట్స్ హెడ్, దీప్ అగర్వాల్ మాట్లాడుతూ, "మా యూజర్‌ల కోసం ఆధార్ ఆధారిత ఆథెంటికేషన్‌ను అందిస్తున్న మొదటి ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌గా నిలిచినందుకు మాకు ఆనందంగా ఉంది,

మ్యాగీతో తయారు చేయబడిన కెఎఫ్‌సి పాప్‌కార్న్ బౌల్

ఇండియా, (విశాఖ సమాచారమ్): కెఎఫ్‌సి ఇండియా మ్యాగీతో తయారు చేయబడిన కెఎఫ్‌సి పాప్‌కార్న్ బౌల్ తో అభిమానుల్ని రంజింపజేయడానికి గాను నెస్లేతో భాగస్వామ్యం కుదుర్చుకొంది. రెండు చిప్తత్కరమైన బ్రాండులు ఒకదాన్ని, ఒకే ఒక్కదాన్ని సృష్టించడానికి చేతులు కలిపాయి అత్యంత ప్రీతికరమైన కాంబో కెఎఫ్‌సి యొక్క సిగ్నేచర్ చికెన్ పాప్‌కార్న్ మరియు మ్యాగీ నూడుల్స్ కలిపి కచ్చితమైన ఒక్క బౌల్ లో! వేడిగా ఉండే, ఆవిర్లు గ్రక్కే, మధురమైన మసాలేదార్ మరియు ఎంతో రుచిగా ఉండే మ్యాగీ నూడుల్స్ కలగలిపి చికెన్ పాప్‌కార్న్ తో తీసుకువస్తూ, లోపల మెత్తగా జతే బయటివైపున నమ్మశక్యం కాని విధంగా కరకరలాడే, ఈ పరిమిత సమయపు సంతోషదాయకమైన బౌల్, మ్యాగీ నూడుల్స్ మరియు కెఎఫ్‌సి చికెన్ కోసం మీ అంతులేని ఇష్టానికి కచ్చితంగా ఎంతో ఎక్కువ కరకరను జోడిస్తుంది.

ఈ చిప్తత్కరమైన భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, కెఎఫ్‌సి ఇండియా జనరల్ మేనేజర్ మోక్ చోప్రా ఇలా అన్నారు, "మ్యాగీ మరియు కెఎఫ్‌సి రెండూ వినియోగదారులు ఇష్టపడే మరియు నిజంగా అస్వాదించే బ్రాండులే. ఈ ఇతిహాసిక సమన్వయం కోసం కలిసి వచ్చే కార్డులపై అభిమానం చాలా ఎక్కువగా ఉంది, మరియు బహుశా మా అభిమానులు ఎల్లప్పుడూ కోరుకునేది కూడా అదే కావచ్చు. మరి ఈ భాగస్వామ్యం ఎటువంటి మధురమైన వంటకముగా ఫలితాన్ని ఇచ్చింది! కెఎఫ్‌సి మరియు మ్యాగీ అభిమానులకు పరిమిత ఎడిషన్ మ్యాగీతో తయారు చేయబడిన కెఎఫ్‌సి పాప్‌కార్న్ బౌల్ అందజేయడం పట్ల మేము ఎంతగానో ఆనందిస్తున్నాము అది కచ్చితంగా ట్రేలు నాకే రుచిని, మంచి సమయాన్ని, చప్పరించే రుచిని అందిస్తుందనడంలో సందేహం లేదు!"

ప్రతి కార్యకర్త కి టీడీపీ అండ : పేల్ల శ్రీనివాసరావు

రాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 87 వ వార్డ్ పరిధిలో కణితి యాదవ్ స్ట్రీట్ లో నివాసం ఉంటున్న కొమ్మోజు భాస్కర్రావు ఆరోగ్యం బాగులేనందున విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు , రాష్ట్ర కార్యదర్శి 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) లు మంగళవారం పరామర్శ చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పల్ల టిడిపి కార్యకర్త యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు మరియు కార్యకర్తలకు కష్టకాలంలో ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ప్రతి కార్యకర్తకి ప్రాధాన్యత ఉంటుందని తెలియపరిచారు. రానున్న ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీ గెద్దాకడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయరామరాజు , వార్డ్ కార్యదర్శి సత్తిబాబు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ ద్రోణాద్రి అప్పలనాయుడు, రమణమూర్తి, గెద్దాడ రాంబాబు, మల్ల రాము,కృష్ణ పెంటయ్య, దేముళ్లు , భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన ప్రదేశాలు - ఆధునిక నామధేయాలు

భాగవతం, మహాభారతం

1. మహావిష్ణువు గజేంద్రున్ని మొసలి బారి నుంచి రక్షించిన స్థలం - దేవ్ ధాం,నేపాల్. 2. నృసింహస్వామి హిరణ్యకశిపుని వధించిన స్థలం - అహోబిలం,ఆంధ్రప్రదేశ్. 3. జమదగ్ని మహర్షి ఆశ్రమం - జమానియా, ఉత్తర్ ప్రదేశ్. 4. మహిష్మతి (కార్తవీర్యార్జునుని రాజధాని) - మహేశ్వర్,మధ్యప్రదేశ్ 5. శమంత పంచకం (పరశురాముడు ఇరవైయొక్క మార్లు క్షత్రియులపై దండెత్తి వారి రక్తంతో 5 మడుగులు నెలకొల్పిన చోటు) మరియు దుర్యోధనుని చంపిన చోటు-కురుక్షేత్ర, హర్యానా 6. పరశురామక్షేత్రం (పరశురాముడు తన గొడ్డలిని సముద్రంలోకి విసిరి,సముద్రజలాలను వెనక్కి పంపి తనకోసం నేలను సృష్టించుకొన్న ప్రాంతం) - కేరళ,కర్నాటక,మహారాష్ట్ర సముద్రతీర ప్రాంతం. 7. మహేంద్ర పర్వతం (పరశురాముడు తపస్సు చేసిన స్థలం) - పశ్చిమ ఒరిస్సా 8. నిషాద రాజ్యం (నల మహారాజు రాజ్యం) - గ్వాలియర్ జిల్లా,మధ్యప్రదేశ్ 9. వ్యాస మహర్షి పుట్టిన స్థలం- ధమోలి, నేపాల్ 10. నైమిశారణ్యం (వ్యాస మహర్షి తన శిష్యులకు వేదాలు,పురాణాలు బోధించిన ప్రాంతం) - సీతాపూర్ జిల్లా, ఉత్తర్ ప్రదేశ్ 11. వ్యాస మహర్షి చెబుతుండగా, విఘ్నేశ్వరుడు మహాభారతం వ్రాసిన చోటు- మన గ్రామం, ఉత్తరాంచల్ 12. ప్రతిష్ఠానపురం (పురూరవుని రాజధాని) -ఝున్సి,అలహాబాద్. 13. సాళ్వ రాజ్యం(సావిత్రి,సత్యవంతుల కథలో సత్యవంతుని రాజ్యం)-కురుక్షేత్ర దగ్గర. 14. హస్తినాపురం (కౌరవుల రాజధాని) - హస్తినాపూర్, ఉత్తర్ ప్రదేశ్. 15. మధుపురం / మధువనం (కంసుని రాజధాని) -మథుర, ఉత్తర్ ప్రదేశ్. 16. ద్రౌపల్లె / గోకులం - గోకుల్, మథుర దగ్గర. 17. కుంతిపురి (పాండురాజు మొదటి భార్య కుంతిదేవి పుట్టినిల్లు) - గ్వాలియర్. 18. మద్ర దేశం (పాండురాజు రెండో భార్య మాద్రి పుట్టినిల్లు) - పంజాబ్ ప్రావిన్స్, పాకిస్తాన్. 19. ద్రోణనగరి (ద్రోణుడు నివసించిన ప్రాంతం)- డెహ్రాడూన్. 20. గురుగ్రామం (కురుపాండవులు విద్యాభ్యాసం చేసిన చోటు) - గురుగావ్, హర్యానా. 21. కర్ణుడు పరిపాలించిన అంగ రాజ్యం - కాబుల్ (అఫ్ఘనిస్తాన్). 22. పాండవుల లాక్షగృహ దహనం- వర్నాల్, హస్తినాపూర్. 23. కాలయవనుడు ముచికుందుని కోపాగ్ని జ్వాలలకు భస్మమైన స్థలం - గిర్నార్, గుజరాత్. 24. శ్రీకృష్ణ, బలరాముల ద్వారకా నగరం - ద్వారక,గుజరాత్. 25. హిడింబవనం (హిడింబాసురుడిని భీముడు చంపిన చోటు) - జలంధర్ జిల్లా, ఉత్తర్ ప్రదేశ్. 26. విదర్భ (దమయంతి, రుక్మిణిదేవి తండ్రులు యేలిన రాజ్యం) - విదర్భ, మహారాష్ట్ర 27. కుండినపుర (రుక్మిణిదేవి జన్మస్థలం) - కుండినపుర, మహారాష్ట్ర 28. చేది రాజ్యం (శిశుపాలుడు ఏలిన రాజ్యం) - బుందేల్ ఖండ్, మధ్యప్రదేశ్. 29. కారుష రాజ్యం (దంతవక్రుడు ఏలిన రాజ్యం) - దాతియ జిల్లా, మధ్యప్రదేశ్. 30. భాండవప్రస్థం / ఇంద్రప్రస్థం (పాండవుల రాజధాని) - ఇంద్రప్రస్థ, ఢిల్లీ దగ్గర. 31. కుచేలుడు నివసించిన చోటు - పోర్ బందర్, గుజరాత్. 32. పాంచాల దేశం (ద్రుపద మహారాజు రాజ్యం) - ఎటావా, సహజహాంపూర్, ఫారుఖాబాద్ ప్రాంతాలు, ఉత్తర్ ప్రదేశ్. 33. కంప్లి (ద్రౌపది పుట్టినిల్లు,మత్స్యయంత్ర బేధన స్థలం) - కంపిల్, ఉత్తర్. 34. జరాసంధుని భీముడు చంపిన చోటు - జరాసంధ్ కీ ఆఖరా / రణ్ భూమి, బీహార్. 35. కామ్యక వనం,దైత్య వనం (పాండవులు అరణ్య వాసం చేసిన ప్రాంతాలు) - పశ్చిమ హర్యానా. 36. మత్స్య దేశం (విరాట మహారాజు రాజ్యం) - అల్వార్,గురుగావ్ నుంచి జైపూర్ వరకు వున్న ప్రాంతం, రాజస్థాన్. 37. విరాటనగరం (పాండవులు అజ్ఞాత వాసం చేసిన స్థలం) - విరాట్ నగర్,రాజస్థాన్. 38. శోణపురం (బాణాసురుడి రాజధాని) - సానిత్ పూర్, అస్సాం. 39. ప్రాగ్జ్యోతిష్యం (నరకాసురుని రాజధాని) - తేజ్ పూర్, అస్సాం. 40. నిర్మాణానికి ముందు శ్రీకృష్ణుడు బోయవాని వేటుకి గురైన స్థలం - ప్రభాస తీర్థం, సోంనాథ్, గుజరాత్. 41. జనమేజయుడు సర్పయాగం చేసిన స్థలం - పర్వాం,ఉత్తర్ ప్రదేశ్. 42. కపిలవస్తు (బుద్ధుని జన్మస్థలం)- నేపాల్ లోని తిలార్కోట్. 43. బుద్ధునికి జ్ఞానోదయం అయిన స్థలం- బోధ్ గయ, బీహార్. 44. గౌతమ బుద్ధుడు పరినిర్వాణం చెందిన చోటు- కుశినగర్, ఉత్తర్ ప్రదేశ్.

ప్రాచీన ప్రదేశాలు - ఆధునిక నామధేయాలు.

రామాయణం

1. భగీరథుడు గంగను భువికి దింపిన స్థలం - గంగోత్రి, ఉత్తరాఖండ్ 2. కపిల మహర్షి ఆశ్రమం,(శ్రీరాముని పూర్వీకులు నగర చక్రవర్తి తనయులు 60,000 మంది కాలి బూడిదైన స్థలం.గంగానది వారి భస్మరాసుల మీద ప్రవహించి వారికి పుణ్యలోకాలు ప్రసాదించి బంగాళాఖాతంలో కలుస్తుంది) - గంగాసాగర్, వెస్ట్ బెంగాల్ 3. కాంభోజ రాజ్యం - ఇరాన్ (శ్రీరాముని ముత్తాత రఘు మహారాజు సామ్రాజ్యం ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్, కజఖిస్తాన్, దాటి యింతవరకూ విస్తరించింది). 4. రక్షస్థలం (రావణుడు తన పది తలలు నరికి శివున్ని పూజించి వరాలు పొందిన చోటు)- లాంగకో, టిబెట్, చైనా 5. పరమశివుని ఆత్మలింగాన్ని గణేశుడు నేలవైచిన చోటు - గోకర్ణ, కర్ణాటక.

రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్న కేంద్రం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వం నిర్వాహకం వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని 8 సంవత్సరాల అవుతున్న విభజన చట్టంలోని అంశాలు నేటికీ సంపూర్ణంగా అమలు కాలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు అన్నారు. ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇస్తానన్న బిజెపి ప్రభుత్వం నేటికీ దాని ఊసే ఎత్తలేదని విశాఖ మెట్రో ప్రాజెక్ట్ ఎగనామం పెట్టారని విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, ఇక జాతీయ ప్రాజెక్టుగా చట్టంలోనే పేర్కొన్న పోలవరం సంగతి వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానికి అతి గతి లేదని , గిరిజన యూనివర్సిటీకి స్థల సేకరణ పూర్తికాలేదని ఉత్తరాంధ్ర యాదవసీమలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలు ప్రకటనలకే పరిమితమైందని ఫలితంగా ఈ ప్రాంతం వెనుకబాటు తనం మరింత పెరిగిందని రాష్ట్రానికి ఒక్క మంచి పని చేయని మోడీ ప్రభుత్వం దేశమంతా ఆఖరికి గుజరాత్ ప్రభుత్వం తిరస్కరించిన ప్రమాదకరమైన అణు విద్యుత్ ప్లాంట్లు మన నెత్తిన రుద్దేరని తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించడం ద్రోహానికి పరాకాష్టకు అని వెంకటరావు అన్నారు. ఈ అంశాలన్నీ బహిరంగ సభా వేదిక గా ప్రజల సమక్షంలో ప్రధాని దృష్టికి తేవాలని రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరాలని అనేక సంస్థలుప్రజా సంఘాలు రాజకీయ పార్టీ విజ్ఞప్తులు చేశారని రాష్ట్రానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎదిరించి రాష్ట్ర హక్కులు కాపాడవలసిన జగన్ రెడ్డి ఆ పని సమర్థవంతంగా చెయ్యకపోగా హక్కుల కోసం పోరాడుతున్న ప్రజల పైన జులుం ప్రదర్శించి అక్రమ అరెస్టులు చేయడం ఎవరు ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి ప్రభుత్వం పని చేసిందో తేటతెల్లం అయ్యిందని ప్రధాన మోడీని నేను అడగను అడిగిన వారిని సహించను అనే జగన్ రెడ్డి తీరు రుజువైందని వెంకటరావు అన్నారు.

ప్రధానమంత్రి వంటి అధినేత ఏ ప్రాంతానికి వచ్చినా అక్కడ సమస్యలు పరిష్కారం చేయడం సహజంగానే జరుగుతుందని కానీ విచిత్రంగా మోడీ ప్రసంగంలో ఎక్కడ ప్రజలు ఆకాంక్షలను ఏ ఒక్క అంశాన్ని తన ప్రసంగంలో ఎక్కడ చెప్పలేదని పక్కనే ఉన్న జగన్ రెడ్డి నోరు మెదపలేదని ఇది విచారకరమైన సంఘటనని అన్నారు.

సేవల మెరుగుదలకు ఫీడ్ బ్యాక్ మెకానిజం దోహదం

విజయనగరం: వైద్య రంగంలో సేవల మెరుగుదలకు ఫీడ్ బ్యాక్ మెకానిజం అత్యంత దోహదం చేస్తుందని దానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా మరిన్ని ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. మొక్కుబడిగా కాకుండా మనసు పెట్టి పని చేయాలని, ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలోని ఆసుపత్రుల నుంచి జిల్లా కేంద్ర ఆసుపత్రి వరకు సేవలను విస్తృతం చేయాలని, పూర్తిస్థాయిలో మౌళిక వసతులను కల్పించాలని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర బృందం పర్యటించి జిల్లాలో సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో మంగళవారం తన ఛాంబర్లో వైద్యారోగ్య శాఖ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. వైద్య రంగంలో అందుతున్న సేవలపై సమీక్షించారు. వైద్యపరమైన సేవలపై ప్రజల స్పందన ఎలా ఉందని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను సేకరిస్తూ ఉత్తమ సేవలందించాలని దానికి తగ్గట్టు ఫీడ్ బ్యాక్ మెకానిజం విధానాన్ని అందరూ అనుసరించాలని కలెక్టర్ సూచించారు.

వైద్య వృత్తి చాలా ప్రధానమైనదని, దాన్ని ప్రేమించటం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలంటే అందరూ సమన్వయంతో పని చేయాల్సి ఉందని అన్నారు. న్యుమోనియా, బరువు లేకపోవటం వంటి సమస్యలను అధిగమించేలా ప్రజలను అప్రమత్తం చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలు ప్రయివేటు ఆసుపత్రులను కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించేలా నమ్మకాన్ని కలిగించాలన్నారు. అలాగే ఇటీవల కాలంలో లెప్రసీ, హెచ్.ఐ.వి. కేసులు పెరుగుతున్నాయని వాటిపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మౌళిక వసతుల కల్పనలో భాగంగా వైద్యపరమైన సేవలన్నీ కేంద్రీకృతం అయితే బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. దానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికలు తయారు చేయాలని సూచించారు. నెల్లిమర్ల, భోగాపురం, బొబ్బిలి కేంద్రాల్లో వైద్య సేవలను మరింత మెరుగుపర్చాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. అలాగే వైద్యారోగ్య శాఖ పరిధిలో చేపట్టిన నాడు-నేడు అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

విజయ గాథల కోసం మ్యాగజైన్: జిల్లా పరిధిలో జరిగే వైద్యపరమైన అభివృద్ధి పనుల గురించి, ప్రజలకు అందించే సేవల గురించి తెలియజేసేలా ఇన్ హౌస్ మ్యాగజైన్ అందుబాటులోకి వస్తే బాగుంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర ఆసుపత్రుల్లో ఉత్తమ సేవలందించే సిబ్బంది గురించి, వైద్యాధికారుల గురించి వాటిలో విజయ గాథలను ప్రచురించటం ద్వారా బాగా పని చేసే వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు. దీనికి సంబంధించిన ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ డీహెం & హెచ్‌వో, డీసీహెచ్‌ఎస్‌లకు సూచించారు.

న్యుమోనియాపై అవగాహన కల్పిస్తూ గోడపత్రిక ఆవిష్కరణ: వారోత్సవాల్లో భాగంగా న్యుమోనియాపై అవగాహన కల్పిస్తూ వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన గోడపత్రికలను కలెక్టర్ సూర్యకుమారి మంగళవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. రక్తహీనత లేని ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత అటు ప్రజలపై, ఇటు అధికారులపై ఉందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీఎం & హెచ్‌వో డా. ఎస్.వి. రమణ కుమార్, డీసీహెచ్‌ఎస్ డా. నాగభూషణ్ రావు, డీఐవో డా. నారాయణరావు, మలేరియా అధికారిణి డా. తులసి, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ సత్యప్రభాకర్, డిప్యూటీ డీహెం%డి%హెచ్‌వోలు, ఇతర వైద్యాధికారులు, ఏపీ వైద్య విధాన పరిషత్ ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పైసా జారనీకు.. ప్రాణమున్నంత వరకు

కొడుకు తరచూ ఫోన్లు చేయడం, భార్య కూడా పదే పదే చెప్పడంతో రాఘవరావు ఇల్లు అమ్మనానికి పెట్టాడు. ఇల్లు కొందామని వచ్చిన వారు ఇల్లుచూసి పెదవి విరిచి వెళ్ళిపోతున్నారు. పాతిక ఏళ్ల క్రితం కట్టిన ఇల్లు ఈనాటి ఫాషన్ కి అనుగుణంగా లేదని కొందరు, ఇల్లు చిన్నది, చుట్టూ స్థలం ఎక్కువ వదిలేసారని మరి కొందరు వెనక్కి వెళ్ళిపోయారు. ఇల్లు బేరం పెట్టి రెండు నెలలు గడిచినా సరైన బేరం రాలేదు. జానకమ్మ బెంగ పెట్టుకుంది, కొడుకుకి సాయం చేయలేకపోతున్నామని. ఒక రోజు షాపుకారు వెంకటరావు వచ్చాడు ఇల్లు చూడటానికి. ప్రతి గది పరిశీలన చేసాడు. దొడ్డి అంతా బేవు తో కొలిచాడు. భార్యాభర్తలు ఇద్దరూ అతను ఏం చెబుతాడా? అని ఆతృతగా చూస్తున్నారు. చివరికి పెదవి విప్పాడు షాపుకారు "మాస్టారుగారూ, ఇల్లు కట్టి పాతిక ఏళ్ళు అయ్యింది, అంటే పాతదాని కిందే లెక్క. ఎవరైనా కొనుక్కున్నా ఒక కుటుంబమే ఉండాలి. మీరు ఏభై లక్షలు చెబుతున్నారు. అంత ఖర్చు పెట్టి పాత ఇంటిని ఎవరూ కొనరు. ఆ డబ్బుతో మరింత సౌకర్యంగా ఉండే కొత్త ఇల్లే కట్టుకుంటారు. ఏమంటారు?"

రాఘవరావు మౌనం వహించాడు. జానకమ్మే అంది. 'ఇక్కడ గజం రేటు పదివేలకు పైమాటే. అలా చూసినా, నాలుగు వందల గజాలకు నలభై లక్షలు, ఇంటికి పదిహేను, మొత్తం ఏభై ఐదు లక్షలు రాదంటారా?'

ఆమె మాటలకు చిన్నగా నవ్వాడు షాపుకారు ''చూడండి అమ్మా, మీ లెక్కలు మీకు ఉంటాయి. కానీవాడి లెక్కలు కానీవాడికుంటాయి. నేను ఇక్కడ ఒక అపార్ట్ మెంట్ కట్టాలని అనుకుంటున్నాను. అప్పుడు ఇల్లు తీసేయాలి. అందుకని స్థలం రేట్ కి కొందామని నా ఉద్దేశ్యం. అందుచేత నలభై లక్షలకు మాత్రమే నేను కొంటాను. ఆలోచించండి '' అని చెప్పి వెళ్ళిపోయాడు షాపుకారు.

అతను వెళ్ళాక భార్యాభర్తలు ఇద్దరూ చాలాసేపు చర్చించుకున్నారు.

చివరకు జానకమ్మే నిర్ణయం ప్రకటించింది . "మనం ఆలస్యం చేసేకొద్దీ అబ్బాయికి వచ్చిన అవకాశం చేజారి పోతుంది. నలభై లక్షలకు షాపుకారికే ఇల్లు ఇచ్చేద్దాం. మిగతా డబ్బుకి అబ్బాయే తంటాలు పడతాడు"

ఆ రాత్రే కొడుక్కి ఫోన్ చేసింది, ఇల్లు నలభై లక్షలకు షాపుకారికి ఇద్దామనుకుంటున్నామని . రాజేష్ అలాగే చెయ్యమని చెప్పాడు.

మర్నాడే రాఘవరావు షాపుకారికి కబురుచేసి తమ అంగీకారం చెప్పాడు. వారం రోజుల్లో రాఘవరావు ఇల్లు షాపుకారు పరం అయ్యింది. రిజిస్ట్రేషన్ సమయానికి రాజేష్ వచ్చి సంతకాలు చేసి డబ్బు పట్టుకుని హైదరాబాదు వెళ్ళిపోవడం చాలా స్పీడుగా జరిగిపోయింది.

నెలరోజుల తర్వాత రాజేష్ వచ్చి తల్లితండ్రుల్ని హైదరాబాదుకి తీసుకునివెళ్లాడు. భారమైన హృదయాలతోనే వెళ్ళారు రాఘవరావు, జానకమ్మ.

కొన్నాళ్ళకు మనవల అట పాటలతో ఇంటి గురించి మర్చిపోయారిద్దరూ. మరో నెల రోజులకు కొడుకు కొన్న ఫ్లాట్ లోకి మారారు అందరూ. రెండు పడక గదులే ఉండడం చూసి ఆశ్చర్యపోయాడు రాఘవరావు. కొడుకుని అడిగితే 'మనం అలస్యం చేయడంవలన, మూడు పడక గదుల ఫ్లాట్ చేజారిపోయిందని ' చెప్పాడు రాజేష్. కొడుకు, కోడలు మనవలు ఒక గదిలో, రాఘవరావు జానకమ్మ ఒక గదిలో పడుకునే వారు. మూడు నెలలు ముచ్చటగా గడిచాయి. ఒకరోజు మనవడు 'నానమ్మ, నేను నీ దగ్గరే పడుకుంటానని' పెద్దవాళ్ళ దగ్గరకు వచ్చేసాడు. జానకమ్మ ఎంతో సంతోషంతో వాడిని దగ్గరకు తీసుకుని కథలు చెప్పి తన దగ్గరే పడుకోబెట్టుకుంది. పది రోజులు తర్వాత మనవరాలు కూడా 'నానమ్మ, నేనూ నీ దగ్గరే పడుకుంటానని' జానకమ్మ దగ్గరకు వచ్చేసింది. ఆ విధంగా రాఘవరావు పడక హాలులోని దివాను మీదకు మారిపోయాడు.

ఆరునెలలు గడిచాయి. పిల్లల ఫీజులు కట్టడానికి కొడుకు, కోడలు గొడవ పడటం చూసి, తన పెన్షన్ లో దాచుకున్న ఏభై వేలు పట్టుకొచ్చి కొడుకుకి ఇచ్చాడు

రాఘవరావు. మరో ఆరునెలలు గడిచేసరికి రాఘవరావు తన పెన్షన్ లోంచి ఐదువేలు తన దగ్గర ఉంచుకుని మిగతా ఇరవైవేలు కొడుకుకి ఇవ్వడం అలవాటు చేసుకున్నాడు. ఇంటి ఖర్చులకి రాజేష్ సంపాదన సరిపోవడం లేదని కోడలు సుమిత్ర కాన్వెంట్ లో టీచర్ గా చేరింది.

వంట చెయ్యడం, మనవలు ఇద్దరినీ కాన్వెంట్ కి తయారు చేయడం జానకమ్మ డ్యూటీ గా మారిపోవడం జరిగింది. జానకమ్మకు శ్రమ ఎక్కువ అయ్యింది ఇంటి పనితో. శివపురంలో వాళ్ళు ఇద్దరే ఉండేవారు. వంట తక్కువ, పని కూడా తక్కువే . విశ్రాంతిగా ఉండేది. ఇక్కడ విశ్రాంతి అన్న మాటే లేదు. పని ..పని ..పని..!

మరో ఆరు నెలలు గడిచాయి. మనవలు ఇద్దరూ పెందరాళే పడుకోకుండా స్కూల్ విషయాలు చెప్పుకోవడం, జోకులు వేసుకోవడం చేస్తూ జానకమ్మకు నిద్ర పట్టకుండా చేయడంతో ఆమె పడక కూడా హాలు లోకి మారింది. రాఘవరావు దివాను మీద, జానకమ్మ నేలమీద చాప వేసుకుని పడుకుంటున్నారు.

ఒకరోజు రాజేష్ ఏమీ తెలియనట్టు "ఇదేమిటమ్మా ఇక్కడ పడుకుంటున్నావు?" అని అడిగాడు.

మనవల గురించి ఫిర్యాదు చేయడం ఇష్టం లేని జానకమ్మ 'మీ నాన్నకు తోడుగా ఉందామని ఇక్కడ పడుకుంటున్నాను' అంది.

మర్నాడు ఉదయం శివపురం హైస్కూల్ లో జరిగిన పూర్వ విద్యార్థుల సభ చాలా బాగా జరిగింది. ముందుగా తమకు విద్య నేర్పిన గురువులు అందరికీ పాదాభివందనం చేసి, ఆ తర్వాత వేదిక మీదకు వెళ్ళారు. రాఘవరావు, మిగతా ఉపాధ్యాయులు కూడా వారి వినయానికి, సంస్కారానికి అబ్బురపడ్డారు.

అమెరికాలో, ఆస్ట్రేలియా, సింగపూర్ లలో ఉన్నవాళ్ళు కూడా సభకు వచ్చి తమ పాత మిత్రులు అందరినీ పేరు పేరునా పలకరించి మాట్లాడుకోవడం అందరినీ ఆకట్టుకుంది. పూర్వ విద్యార్థుల తరపున వరుణ్ మాట్లాడుతూ "ఈ సమావేశానికి మూలకారకులు మిదున్, సాత్విక్. వాళ్ళిద్దరూ అమెరికాలో ఉన్నా అందరినీ కాంటాక్ట్ చేసి ఇక్కడికి రప్పించారు. వారికి సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మమ్మల్ని వృద్ధిలోకి తీసుకువచ్చిన మా గురువులు అందరికీ నా నమస్సులు." అని అన్నాడు.

తర్వాత గురువులు అందరికీ ఘనంగా సన్మానంచేసి, వెండి పళ్ళాలు కానుకగా ఇచ్చారు పూర్వ విద్యార్థులు.

రాఘవరావు మాట్లాడుతూ, ''మిమ్మల్ని అందరినీ మా బిడ్డలుగా భావించే మేము మీకు చదువు చెప్పాం. అది గురువుగా మా బాధ్యత. మీరు మన ఊరికి, మన స్కూలుకి పేరు తెచ్చినట్టుగానే మన దేశానికి కూడా పేరు తీసుకురావాలి. మీరు అందరూ పిల్లా, పాపలతో సుఖంగా ఉండాలి. మీరు మాకు చేసిన సత్కారం, సరస్వతీదేవికి చేసిన సత్కారంగా నేను భావిస్తున్నాను" అని అన్నాడు.

వెంటనే సభా ప్రాంగణం చప్పట్లతో మారుమోగింది. చివరగా మిదున్ మాట్లాడుతూ "మన బాచ్ ఫ్రెండ్ స్నిగ్ధ డాక్టర్ గా తణుకులో ప్రాక్టీసు చేస్తుంది. ప్రతి ఆదివారం శివపురం వచ్చి వృద్ధుడైన మన గురువులకి వైద్య సహాయం అందిస్తానని వాగ్దానం చేసింది. ఆమెకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు మీ అందరికీ ఒక విశేషం చూపిస్తాను రండి" అని అన్నాడు.

అందరూ నడుచుకుంటూ టీచర్స్ కాలనీకి వచ్చారు. రాఘవరావు ఇంటిముందు ఆగాడు మిదున్.

రాఘవరావు ఆశ్చర్యానికి అంతులేదు. తను అమ్మేసిన ఇంటికి రంగులు వేసి ఉన్నాయి. గురువు గారికి స్వాగతం అని బోర్డు ఉంది. మిదున్, రాఘవరావు చేయి పట్టుకుని లోపలకు తీసుకువచ్చాడు. "మాస్టారు, మీ ఇల్లు మీకు అప్పచెబుతున్నాం. మీరు, అమ్మగారు హాయిగా ఇందులో ఉండండి. షాపుకారు దగ్గరనుండి మేము దీన్ని కొన్నాం. చాలా కాలంక్రితమే పరమేశం గారు నాకు, మీరు ఎంత బెంగగా, దిగులుగా ఉన్నారో చెప్పాడు. మేము ఈ రోజు ఇలా విదేశాలలో ఉంటూ లక్షలూ, కోట్లు సంపాదిస్తున్నామంటే దానికి మూలం మీరు పెట్టిన జ్ఞాన భిక్షే. మీకు గురుదక్షిణ చెల్లించకోవాలనే నేనూ, నా మిత్రులు కలిసి ఈ ఇంటిని కొన్నాం. మీ స్నేహితులు అందరూ ఇక్కడే ఉన్నారు. మీ ఆరోగ్య పరిరక్షణకు డాక్టర్ స్నిగ్ధ ఉంది. మన వూరి నుండి తణుకు వచి నిముషాల ప్రయాణం. మీరు ఆనందంగా ఉండడమే మా అందరి కోరిక. కాదనకండి." అని రాఘవరావు రెండు చేతులూ పట్టుకున్నాడు.

కళ్ళమ్మట ఆనందభాష్పాలు కారుతుండగా రాఘవరావు, మిదున్ ని దగ్గరకు తీసుకుని నుదిట మీద ముద్దు పెట్టుకున్నాడు.

వెంటనే ఇంట్లోకి వెళ్లి, ప్రతిగుమ్మాన్ని తడిమి తడిమి చూసుకుని మురిసిపోయాడు. దొడ్లోకి వచ్చి, మామిడిచెట్టు కింద ఉన్న చప్టా మీద కూర్చున్నాడు. లేచి ప్రతి చెట్టుని ముట్టుకుని పరవశించి పోయాడు. తల్లి దగ్గర నుండి తప్పిపోయిన ఆవుదూడ , చాలాసేపటికి తన తల్లి కనపడగానే ఆనందంతో ఎలా గంతులు వేస్తుందో అలా ఉంది రాఘవరావు మనసు. ఐదు నిముషాలు గడిచాక పూర్వ విద్యార్థులు అందరూ రాఘవరావు దగ్గర శెలవు తీసుకుని వెళ్ళిపోయారు.

రాఘవరావు, మిత్రబృందం మిగిలారు. పరమేశం, సుబ్బారావు ల చేతులు పట్టుకుని 'మీ ఋణం ఎలా తీర్చుకోను' అన్నాడు రాఘవరావు బరువెక్కిన హృదయంతో.

''రోజూ మనం కలుసుకుని ఆనందంగా మాట్లాడుకోవడమే'' అన్నారు సుబ్బారావు నవ్వుతూ.

ఇన్ని రోజులకు భర్త మొహంలో వెలుగు చూసి ఆనందించింది జానకమ్మ. ఆమె మనసు ప్రశాంత గోదావరిలా ఉంది.

''పైస జారనీకు ప్రాణమున్నంత వరకు
పైస పోయినేని ప్రాణమాగు
పైస లోనగలదు పరమార్థమంతయు,
పైసె యిలను వెలసె ప్రాణమగుచు!!

అదీ కథలోని నీతి!

విశ్రాంతజీవులందరూ,

తస్మాత్ జాగ్రత్త....

మీ కంటూ చివరి వరకు ఒక ఇల్లు ఉండడానికి ఉంచుకోండి. మీరు మీకు ఇష్టమైన జీవితాన్ని జీవించవచ్చు... చివరి దశలో మిమ్మల్ని ఒక పనిమనుషులుగా మీ పిల్లలు వాడు కొంటారు. విదేశాలకు వెళ్లి 6నెలలు పిల్లలకు మనవళ్లు మనవరాళ్లకు ఉడిగం చేసి రావాల్సి వస్తది.... ఎందుకంటే విదేశాల్లో పనిమనుషులు దొరకరు ఒకవేళ దొరికిన వాళ్లు చాలా కాస్టే..! ఫ్రీ గా వచ్చేది అమ్మ నాన్నలు, అత్త మామలు..! అర్రెల్లు ముండు ఫ్లైట్ బుక్ చేసుకుంటే చాలా చౌకగా పడతాది. 6 నెలలు వాడుకున్నంత వాడుకోవచ్చు.. ముఖ్యంగా తల్లులకు ఎక్కువ పని. అందరు పిల్లలూ అలా లేరు కొందరు మాత్రమే...! సీనియర్ సిటిజన్స్ చివర రోజుల్లో స్వేచ్ఛగా ఆనందంగా హ్యాపీగా బతకండి..

ప్రజా ప్రతినిధులతో కలిసి సామాజిక వర్గం అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో అన్ని బీసీ కులాలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ చట్టసభలలో, పార్టీ పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో సైతం అధిక ప్రాధాన్యతను ఇవ్వటమే వారికి పార్టీ పదవుల్లో సైతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రోత్సహించడం జరుగుతుంది అని అందులో భాగంగానే మన పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని బిసి కులాలకు చెందిన ప్రజల అభివృద్ధికి తమ ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యతను కల్పించడమే కాకుండా వారిని ఆదిశగా ప్రోత్సహించడం జరుగుతుంది అని పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం పార్వతీపురంలో గల తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో గల అయ్యారక బిసి కులం పెద్దలు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యారక బిసి కులం సామాజిక వర్గానికి ప్రభుత్వం తగు ప్రాధాన్యతను ఇస్తూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలని అందజేస్తుంది అని అదేవిధంగా ఇంకా మీ సామాజిక వర్గం మరింత అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తరుపున ఇంకేమి సహాయాన్ని ఆశిస్తున్నారు, ఇంకా ఏటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నారు అని ఎమ్మెల్యే వారిని అడగటం జరిగింది. ఒక సారి మీ సామాజిక వర్గం అంతా సమావేశమై మీకున్న సమస్యలు నా దృష్టికి తీసుకు వస్తే తప్పక వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వారికి భరోసాను ఎమ్మెల్యే ఇవ్వడం జరిగినది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారితో పాటు ఆ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు సర్పంచ్ పెండ నవంతి, ఏఎంసి డైరెక్టర్ గోగు గాయత్రి,. వైసీపీ నాయకులు పెండ రమణ, గవర గంపస్వామి, గవర రమేష్, దోలు శ్రీనివాసరావు, పి కిరణ్, జి జమ్మినాయుడు మరియు ఇతర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గిరిజన గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, అరుకు పార్లమెంట్ ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి బిడ్డిక తమ్మయ్య డిమాండ్ చేసారు. మంగళవారం గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలని కూనేరు రామబద్రపురంలో ధర్నాచేపట్టారు.పార్వతీపురం మణ్యం జిల్లా కొమరాడ మండలం సోమవారం కూనేరు రామబద్రపురం జాతీయ రహదారిపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు,నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం అరుకు పార్లమెంట్ యస్.టి.సెల్ ప్రధాన కార్యదర్శి బిడ్డక తమ్మయ్య మాట్లాడుతూ గిరిజన గ్రామాల్ నేటికీ మౌళిక సదుపాయాలు కరువు రోడ్లులేవు,రామబద్రపురం నుండి ఉలిపిరి ఉలిపిరి వలస అల్లువాడ వరకు రోడ్లు లేవు పూర్తిగా రహదారి సౌకర్యం లేని కారణంగా బాలికల ఆశ్రమ పాఠశాలలో 480మంది పిల్లలు చదువుకునే వాళ్ళు. ఇప్పుడు 400 మంది చదువుతున్నారు.వాళ్ళ తల్లిదండ్రులు ప్రతి ఆదివారం ఇదే రహదారి లోపన్సు ఉంటారు.ఉపాధ్యాయులు, వైద్యులు, అధికారులు గుంతలు మయం అయింది.వర్షాకాలం ఈ రహదారి గుండావెళ్ళాలంటేనరకయాతనఅనుభవిస్తున్నారు.మొన్ననే మాజీ ఉప ముఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి పాముల పుష్పశ్రీవాణీ ఈ నియోజకవర్గానికి 900 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పటం జరిగిందన్నారు.మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ 900కోట్లు ఏఏ గ్రామానికి ఎంత ఖర్చు పెట్టారో నేను అడుగుతున్నాను శ్వేత పత్రం . విడుదల చేయాలన్నారు.ప్రజలు చూస్తున్నారు మీ ప్రభుత్వ పరిపాలన పూర్తపాడు, లాబేను వంతెన గమేన్ సిమెంట్ కూడా వెయ్యలేదు.అనంతరం కొమరాడ మండల తహశీల్దార్ కార్యాలయంలో మరియు కలెక్టర్ కార్యాలయంలో స్పందన వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలోయకులు మరడాన వెంకటనాయుడు, మీసాల శశిభూషణ్ రావు, అచ్యుత రావు,మరడాన క్రిష్ణ మూర్తి నాయుడు, రాజాను రాము,హిమరకనారాయణ, రామక్రిష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

82వ వార్డులో పర్యటించిన కార్పొరేటర్ సునీత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జివిఎంసి 82 వ వార్డు చవితినవీధిలో స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను స్థానికులకు వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పర్యటనలో భాగంగా చవితిన వీధిలో 30 లక్షల రూపాయలతో జరుగుతున్న రహదారి, కాలువల నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో వార్డులో ప్రాధాన్యత క్రమంలో రహదారులు, కాలువల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. నిర్మాణాల్లో ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా చూడాలని అధికారులు, సిబ్బందిని కోరారు. పక్కాగా అన్ని నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణాలు శాశ్వతంగా ఉండేలా స్థానికులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జివిఎంసి, డీ ఈ పి. వేణుగోపాల్, ఈ ఈ లు సుమిత్ర, కేదార్నాథ్, మాజీ కౌన్సిలర్ చవితిన కాంతం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచ్రపు సత్తిబాబు, చింతా రాంజి, చవితిన నూకరాజు, చవితిన పాల్గున, చవితిన సెంటూరావు, సకురు చంద్రం, విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి కేవీ గౌరీపతి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన రక్తదాత ఆరి పార్థు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రక్త దానం చేసి ప్రాణాలు కాపాడిన వారికి ధన్యవాదములు అని కొమరాడ మండలం, సర్వాపాడు గిరిజన గ్రామం నివాసి హిమరిక మాధురి (3) చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగోలేక ప్రాణాపాయ స్థితిలో పార్వతీపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్పించిగా అరుదైన ఎబిం రక్తం అవసరం కాగా పేషెంట్ బంధువులు వారం రోజుల నుండి ప్రయత్నించగా దొరకక చివరగా పార్వతీపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మేనేజంగ్ కమిటి సభ్యులు బోటు రామకృష్ణ కి తెలియపరచగా ఈ విషయమును వాట్సాప్ లో తెలియజేయగా మేదరి వీధి జంక్షన్ స్నాట్ చాయ్ , సాయిస్ నూడిల్స్ యజమాని నందిగాన ముని సాయి వెంటనే స్పందించి తన స్నేహితుడు మేదరి వీధి నివాసి ఆరి పార్థు ను తెలియజేయగా వెంటనే పార్వతీపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న బ్లడ్ బ్యాంకులో (2)వ సారి అరుదైన ఏబి పాజిటివ్(ఎ బి)రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గిరిజన (3) సంవత్సరాల హిమరిక మాధురి చిన్నారి ప్రాణాలు కాపాడారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి మేనేజంగ్ కమిటి సభ్యులు బోటు రామకృష్ణ , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సిరియాల శ్రీనివాసరావు , పార్వతీపురం గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ మజ్జి మధుగారు, నందిగాన ముని సాయి, సి పి యం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోల్లి సాంబమూర్తి నర్సివరం నివాసి కంట చైతన్య సాలూరు నివాసి భోగి నాగరాజు సహాయ సహకారాలు అందజేశారు.

రక్తదాత ఆరి పార్థు ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఛైర్మెన్ డా.ఎం.శ్రీరాములు పేషంట్ కుటుంబీకులు అభినందించారు.

టంగుటూరి సూర్యకుమారి గారికి జయంతి నివాళులు

టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 - ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు.

టంగుటూరి సూర్యకుమారి జననం, టంగుటూరి సూర్యకుమారి నవంబర్ 13, 1925 రాజమండ్రి మరణం, 2005 ఏప్రిల్ 25 (వయస్సు 79), లండను నివాస ప్రాంతం లండను ప్రసిద్ధి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు.

భర్త హెరాల్డ్ ఎల్విన్, తండ్రి టంగుటూరి శ్రీరాములు. తల్లి రాజేశ్వరి.

జీవిత విశేషాలు: ఈమె 1925 నవంబర్ 13 నాడు రాజమండ్రిలో జన్మించింది. ఈమె ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు యొక్క తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. 1937లో మద్రాసు వచ్చి, సినీరంగ ప్రవేశము చేసింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాలసుందరి (మిస్ మద్రాసు) అయినది. మూడో ఏటనుంచే పాటలుపాడేది. పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయంలోనే ఆమె 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడంచేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూండడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబమవడంచేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. ఈగిసలాట అనంతరం సూర్య కుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది.

లలిత గీతాలు యాభై, దేశభక్తిగీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి.

గాయనిగా: మా తెలుగు తల్లికి

టంగుటూరి సూర్యకుమారి పాడిన పాట

చంద్రహాస (1941) సినిమాలో టంగుటూరి సూర్యకుమారి పాడిన ముదముగ పాట

నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలితగీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోనే చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వలేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీకరించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది.

సూర్యకుమారి కంఠ, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిలకంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమన్వ అయ్యింది. ఆనాటి నగటు హీరోలు ఈమె కంటే ఓ చూపువాసి పొట్టిగా ఉండటంచేత కాస్త ఇబ్బంది. అదీ కాక ఈమె బ్రాహ్మణ కుటుంబం, అందులోనూ పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలు హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకోనేవారు కాదుట. అందువల్ల గొప్ప చాతుర్యం ఉండి కూడా సూర్యకుమారి సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది.

తెలుగు, తమిళము, కన్నడ, హిందీ భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకురాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఈమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించాడు. శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. అతను ఏ సభకు వెళ్ళినా ఈమెను ఆ సభకు తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రావతరణ సభలో నెహ్రూ, రాజాజి, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో వందేమాతరం, 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు గారి 'ప్రభువుగారికీ దణ్ణం పెట్టు', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ప్రముఖ గాయనిగా పేరుతెచ్చుకుంది.

ఇతర దేశాలలో వ్యాపించిన ఖ్యాతి: 1960 దశకంలో ఈమె లండను వెళ్ళి అక్కడ 'ఇండియన్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' సంస్థను స్థాపించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఈమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజి శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళు లర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఈమె. ఈమె నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికాముదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారుచేశారు. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ వ్యక్తి. ఈ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలలపాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. కొలంబియా యూనివర్సిటీలోనూ, లండను యూనివర్సిటీ విద్యాసంస్థలలోను, బ్రాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఈమె.

అవార్డులు : 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఈమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఈమెను గౌరవించింది.

అష్టమయం: లండను లోని ప్రముఖ చిత్రకారుడు హెరాల్డ్ ఎల్విన్తో వివాహమైంది. 1973లో లండనులో స్థిరపడిన ఈమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

సినిమాల జాబితా

విప్రనారాయణ (1937), అదృష్టం (1939), రైతుబిడ్డ (1939), జయప్రద (1939), దేవత (1941), అజ్జ (1941) - హిందీ, చంద్రహాస (1941), దీనబంధు (1942), భక్త పోతన (1942), భాగ్యలక్ష్మి (1943), కృష్ణప్రేమ (1943), కుటకం (1947) - తమిళము, గీతాంజలి (1948) సంసారనౌక (1948) - తమిళము, భారతి (1949) - కన్నడ, అదృష్టదీపుడు (1950), మరదలు పెళ్లి (1952), పతన్ (1954) - హిందీ, ఉడాన్ ఖటోలా (1955) - హిందీ, బాంబే ఫ్లైట్ 417 (1956) - ఆంగ్లము, భక్త రామదాసు (1964).

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణ గ్రంథము)

ఇరువది మూడవ రోజు పారాయణము

పంచదశాధ్యాయము

తూ అప్పుడా ముని - కరుణాకరమైన దృష్టులను ప్రసరిస్తూ ఆ ఋషి ఆకాశం వంక చూశాడు. వెంటనే ఇద్దరు వానరులు వచ్చారు. ముని వారికి కనుబొమలతోనే కర్తవ్యాన్ని ఆజ్ఞాపించాడు. ఆ రెండు కోతులూ మళ్లా ఆకాశానికి ఎగిరి - అతి స్వల్ప కాలంలోనే - తెగ వేయబడిన జలంధరుడి చేతులనూ, మొండెమునూ, తలనూ తెచ్చి - వారి ముందుంచాయి. తన భర్త ఖండితావయవాలను చూసి బృంద ఘోల్లుమనని ఏడ్చింది. అళ్కడే వున్న ఋషి పాదాలపై పడి - తన భర్తను బ్రతికించవలసిందిగా ప్రార్థించింది. అందుకా ముని నవ్వుతూ 'శివోపహతులైన వాళ్లని బ్రతికించడం ఎవ్వరికీ సాధ్యం కాదు, అయినా నాకు నీ పట్ల ఏర్పడిన అవ్యాజమైన కరుణ వలన తప్పక బ్రతికిస్తాను' అంటూనే అంతర్హితుడయ్యాడు. అతనలా మాయమైందే తడవుగా జలంధరుడి అవయవాలన్నీ అతుక్కుని, అతడు సజీవుడయ్యాడు. ఖిన్నురాలై వున్న బృందను కౌగిలించుకుని, ఆమె ముఖాన్ని పదే పదే ముద్దాడాడు. పునర్జీవితుడైన భర్తపట్ల అనురాగంతో బృంద పులకరించి పోయింది. వారిద్దరూ ఆ వనంలోనే వివిధ రకాలుగా సురత క్రీడలలో మునిగిపోయారు. మరణించిన మనోహరుడు మరలా బ్రతికి వచ్చాడనే ఆనందంలో - బృంద - వెంటనే గుర్తు పట్టలేక పోయినా - ఒకానొక సురత సుఖానంతరం ఆమె అతనిని విష్ణువుగా గుర్తించి వేసింది. మగన వేషంలో వచ్చి తన పాతివ్రత్యాన్ని మంటగలిపిన ఆ మాధవుని పై విపరీతంగా ఆగ్రహించింది. 'ఓ విష్ణుమూర్తీ! పర స్త్రీగామివై చరించిన నీ ప్రవర్తన నిందింపబడును గాక! నీ మాయతో ఇతః పూర్వం కల్పించిన వానరులిద్దరూ రాక్షసులై జన్మించి నీ భార్యనే హరించెదరుగాక! నువ్వు భార్యా వియోగ దుఃఖితుడవై, నీ శిష్యుడైన ఆదిశేషునితో సహితుడవై అడవులలో, పడి తిరుగుతూ - వానర సహాయమే గతియైన వాడివి ఆ

గురువుగాక!' అని శపించి, తన నళిలషిస్తూ చేరువవుతూన్న హరి నుండి తప్పుకుని, అగ్నిని కల్పించుకుని, అందులో పడి బూడిదై పోయింది. అందుకు చింతించిన విష్ణువు మాటి మాటికీ ఆ బృందనే స్మరించసాగాడు. నిలువునా కాలిపోయిన ఆమె

యొక్క చితాభస్మాన్ని తన తనువంతా పూసుకుని విలపింపసాగాడు. నిద్దులు, ఋషులు - ఎందరెన్ని విధాల చెప్పినా విష్ణువు శాంతిని పొందలేకపోయాడు. ఆశాంతితో అల్లాడిపోసాగాడు.

పదునెనవ, పదునారవ అధ్యాయములు

ఇరువది మూడవ (బహుళ అష్టమి) రోజు పారాయణము సమాప్తము

తల్లిదండ్రులకి షుగర్ ఉంటే పిల్లలకి వస్తుందా..

మధుమేహం గురించి అవగాహన కల్పించేందుకు చాలా రోజులుగా కృషి చేస్తున్నారు. మధుమేహంతో బాధపడే వ్యక్తుల ప్రాధాన్యతలను సమర్థించడం నుంచి గ్లోబల్ డయాబెటిస్ కాంపాక్ట్ వరకు సమస్యలను కవర్ చేస్తాయి. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించేందుకు, ట్రీట్‌మెంట్, మిగతా వివరాలపై నిర్ధారించడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను ప్రోత్సహిస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.

లైఫ్‌స్టైల్ కారణంగా.. భారతదేశంలోని కుటుంబాలు ఒకే విధమైన ఫుడ్, లైఫ్‌స్టైల్ హ్యాబిట్స్ కలిగి ఉండడం వల్ల భారతదేశంలోని ప్రజలకి డయాబెటిస్ వచ్చే వకాశం చాలా ఎక్కువగా ఉందని మాక్స్ హాస్పిటల్ వైశాలిలోని ఎండోక్రినాలజి అండ్ డయాబెటిస్ కన్సల్టెంట్ డాక్టర్ జశ్వర్య కృష్ణమూర్తి చెబుతున్నారు. డాక్టర్ కృష్ణమూర్తి డయాబెటిస్ జన్యురహిత ప్రమాద కారకాలపై కూడా ఓ విషయం చెప్పారు. ఓ వ్యక్తి వారి తల్లిదండ్రుల నుండి టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్‌ని పొందినప్పటికీ.. దీనిని అనేక అకారణాల వల్ల పెంచి పోషిస్తున్నారు. కుటుంబ చరిత్రకు విరుద్ధంగా, ఓ వ్యక్తికి డయాబెటిస్ రావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. జీవనశైలి, అలవాట్లపై, ఓ వ్యక్తి ఊబకాయంగా మారే ధోరణి కారణంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతున్నందున జన్యువుల పాత్ర అమలులోకి వస్తుంది.

కుటుంబంలో ఉంటే.. తల్లిదండ్రులు ఇద్దరికీ మధుమేహం ఉందని తేలితే టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాద కారకాలు 60 శాతం నుండి 70 శాతం వరకూ ఉంటాయని డాక్టర్ కృష్ణమూర్తి చెబుతున్నారు. అయితే,తండ్రికి మాత్రమే ఉంటే 30 శాతం అవకాశం, తల్లికి మాత్రమే ఉంటే కాస్త ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

ఆరోగ్య నివేదికల ప్రకారం, టైప్ 1 డయాబెటిస్ వచ్చే ప్రమాదం కూడా తండ్రి మధుమేహం ద్వారా వస్తుంది. తండ్రికి టైప్ 1 మధుమేహం ఉంటే పిల్లలకి కూడా టైప్ 1 మధుమేహం వచ్చే ప్రమాదం 17లో, టైప్ 1 డయాబెటిస్ ఉన్న తల్లికి 25 ఏళ్ళలోపు బిడ్డ ఉంటే, ఆ ప్రమాదంలో 25లో 1, 25 కంటే తక్కువ ఉంటే ప్రమాదం 100లో ఒకటిగా ఉంటుంది.

టైప్ 2 డయాబెటిస్ ఉన్న కుటుంబానికి, వంశానికి బలమైన సంబంధం ఉంటుందని డాక్టర్ ఛవీ అగర్వాల్ చెప్పారు. ఈయన న్యూఢిల్లీలో ఓఖ్లా రోడ్ ఫోర్టిస్ ఎస్కార్ట్స్‌లో ఎండోక్రినాలజిగా పనిచేస్తున్నారు.

వీరికే ఎక్కువ రిస్క్.. డయాబెటిస్ రోగికి సంబంధం దగ్గరగా, కుటుంబంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగేకొద్దీ డయాబెటిస్‌కి జన్యు సిద్ధత పెరుగుతుంది. అంటే అదే వ్యక్తి తన తల్లిదండ్రులకు డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

జన్యుపరమైన కారకాలు మధుమేహం వచ్చే అవకాశాలను పెంచుతాయని నిపుణులందరూ చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదం అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు ఉన్నప్పుడు ప్రమాదంని ముందుగానే గుర్తించాలి.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లలో కాలానుగుణమైన ఆహారాలు తీసుకోకపోవడం, ప్రాసెస్ చేసిన ఆహారాలను తీసుకోవడం, యాదృచ్ఛికంగా నిద్రపోయే విధానాలు, శారీర వ్యాయామం లేకపోవడం వంటివి ఉన్నాయి.

డయాబెటిస్ ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ముఖ్యంగా, గుండె,కిడ్నీసమస్యలని డాక్టర్ అగర్వాల్ చెబుతున్నారు.

డయాబెటిస్ ఉన్న రోగులు సాధారణ వ్యక్తి కంటే 10 సంవత్సరాల ముందే ఈ సమస్యలతో బాధపడతారు. వారు వ్యాధి తీవ్రతను అనేక రూపాల్లో చూస్తారని నిపుణులు చెబుతున్నారు. జన్యుపరంగా ముందస్తుగా ఉన్న పేషెంట్స్‌లలో ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ ఉండొచ్చు. వ్యాధి ఆగమనాన్ని ఆలస్యం చేయండి. లేదా నిరోధించండి.

వివరిగా.. దీని గురించి అహ్మదాబాద్‌లోని అపోలో హాస్పటల్స్ ఎండోక్రినాలజి అండ్ డయాబెటిస్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ గోయల్ మాట్లాడుతూ మధుమేహం గతంలో 40 సంవత్సరాలు పైబడిన వారిలో కనిపించేది. అయితే, ఈ రోజుల్లో ఊబకాయం, శారీరక శ్రమలేకపోవడం, అధిక కేలరీలు ఆహారం తీసుకోవడం వల్ల 30 ఏళ్ళు, 20 ఏళ్ళ వారిలో కూడా కనిపిస్తుందని చెబుతున్నారు.

మీ కుటుంబ చరిత్రలో డయాబెటిస్ ఉంటే.. మీ ఎత్తుకు, బరువుని ఆదర్శంగా ఉంచుకోవాలి. చురుకైన జీవితాన్ని గడపాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా టైప్ 2 డయాబెటిస్‌ని నివారించడం, ఆలస్యం చేయడంలో మీకు సాయపడుతుందని డాక్టర్ గోయల్ చెబుతున్నారు.

బరువు తగ్గాలని ఆయిల్ లేని వంటకాలే తింటున్నారా..?

గుండె జబ్బులు ఉన్నవారు, అధిక రక్తపోటుతో బాధపడుతున్న వారు అలాగే అధిక బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు నూనె లేని వంటకాలు తినేందుకు ప్రయత్నిస్తుంటారు. నూనె వల్ల కొలెస్ట్రాల్ వస్తుందని అది ఆరోగ్యానికి మంచిది కాదని భావిస్తారు. అందుకే నూనె వాడకాన్ని కట్టడి చేస్తారు. అయితే అలా నూనెలు తీసుకోకుండా ఉండటం ఏమాత్రం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

కొవ్వు పదార్థాలను తీసుకోకపోవడం వల్ల ప్రజలు అలసిపోయి, అనారోగ్యానికి గురవుతారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కొవ్వులు మన శరీరానికి అవసరం. మెదడు, న్యూరాన్ వ్యవస్థ, నరాలు, ప్రసరణ వ్యవస్థ, అస్థి కొవ్వు ఆధారంగానే పని చేస్తాయి. ఆహారం యొక్క ఉత్తమ రూపం సమతుల్య ఆహారం. స్ట్రీట్ ఫుడ్‌లో కనిపించే ట్రాన్స్ ఫ్యాట్ కు మాత్రమే దూరంగా ఉండాలి. ట్రాన్స్ ఫ్యాట్స్ కలిగి ఉన్న కేకులు, కుకీలు వంటి ప్యాక్ చేసిన వస్తువులను తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ప్రతి రోజూ 2-3 టీస్పూన్ల నెయ్యి లేదా ఆవాలు లేదా అలివ్ నూనె వంటి మంచి నూనెను తీసుకోవాలని డాక్టర్లు సిఫార్సు చేస్తున్నారు. సరైన నూనెలో వండిన ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తినమని డాక్టర్లు సూచిస్తున్నారు. ఇంట్లో అందరూ తినే ఆహారాన్నే తినాలని, కానీ మితంగా తినాలని చెబుతున్నారు. ఉప్పు, నూనె లేని ఆహారాన్ని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు, కానీ అదే సమయంలో తీవ్ర అలసట, నిస్సత్తువ ఆవరిస్తాయని హెచ్చరిస్తున్నారు. ఒంట్లో ఏమాత్రం శక్తి ఉండదని చిన్న పనులూ చేయలేకపోతారని చెబుతున్నారు. శరీరానికి అత్యంత ముఖ్యమైన పోషకాలలో కొవ్వు ఒకటని వైద్యులు వెల్లడిస్తున్నారు. నూనెల్లో ఒమేగా 3 ఆమ్లాలు ఉంటాయి. వీటిని మన శరీరాలు స్వయంగా ఉత్పత్తి చేయలేవు. కాబట్టి ఆహారం నుండి మాత్రమే పొందాలి. నూనెలు మంచి కొవ్వులను కలిగి ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉన్నాయని నిరూపించబడింది. వంటలో నూనెను ఎక్కువగా ఉపయోగించడం లేదా వేయించిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల బరువు పెరగడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. నియంత్రిత నిష్పత్తిలో ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోవడం సమతుల్యతను సృష్టిస్తుంది.

ఫ్యాడ్ డైట్‌లు ఎందుకు పాటించకూడదు ఫ్యాడ్ డైట్‌లు శరీరాన్ని చాలా ఒత్తిడికి గురిచేస్తాయి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఆహార అవాంఛిత ఒత్తిడిని సృష్టిస్తుంది. అందుకే ఇది దీర్ఘకాలంలో అనుసరించబడదు. ఇవి బరువు తగ్గడంలో మీకు సహాయపడతాయి.

ఈ నూనెలు ఆరోగ్యానికి మంచివి కొబ్బరి నూనె కొబ్బరి నూనెలో ఉండే కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి. ఎందుకంటే అవి జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. కొబ్బరి నూనె కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. హానికరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. మీరు ప్రతిరోజూ 2 టీస్పూన్ల కొబ్బరి నూనెను నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

రైస్ బ్రాన్ ఆయిల్ విటమిన్ ఇ కాంప్లెక్స్ మరియు రైస్ బ్రాన్ ఆయిల్‌లోని ఇతర సూక్ష్మపోషకాలు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. అంతేకాకుండా, రైస్ బ్రాన్ ఆయిల్‌లోని ఒరిజానాల్ యాంటీఆక్సిడెంట్ మీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. మీరు దీన్ని వంట ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు మరియు ప్రతిరోజూ 3 స్పూన్లు తినవచ్చు.

అలివ్ నూనె అదనపు పచ్చి అలివ్ నూనె మీ హృదయానికి మంచిది. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ సురక్షితమైనది. ఇది HDL కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. చెడు కొలెస్ట్రాల్ అంటే LDL స్థాయిని తగ్గిస్తుంది. మీరు ప్రతిరోజూ సుమారు 3 స్పూన్ల అలివ్ నూనను సురక్షితంగా తీసుకోవచ్చు. అలివ్ నూనెతో వంట చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఏకైక విషయం ఏమిటంటే, డీప్ ఫ్రై చేయడానికి ఉపయోగించకూడదు.

నువ్వుల నూనె నువ్వుల నూనెలో గుండెకు మేలు చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి కూడా ఇది మంచిది మరియు నువ్వుల నూనెను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దాని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మీ గుండె, కీళ్ళు, చర్మం, జుట్టు మరియు మరిన్నింటికి ప్రయోజనం చేకూరుస్తాయి. 2-3 చెంచాల నువ్వుల నూనె రోజువారీ వినియోగానికి సురక్షితం.

చలికాలంలో మీ చర్మం పొడిబారకుండా చిట్కాలు

చలికాలం రాగానే మన చర్మం పొడిబారడం ప్రారంభమవుతుంది. పొడి చర్మం దురద మరియు బిగుతుగా అనిపించవచ్చు, ఇది చివరికి చర్మం ముడతలకు దారితీస్తుంది. ఈ చలికాలంలో మీ చర్మం పొడిబారినట్లు అనిపిస్తుందా? అవును, మీ చర్మానికి అదనపు సంరక్షణ అవసరం.

పొడి చర్మంతో పోరాడటానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. చలికాలంలో దీన్ని క్రమం తప్పకుండా ప్రయత్నిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

వేడి నీళ్లలో కొద్దిసేపు స్నానం చేయండి ప్రతిరోజూ కేవలం 5-10 నిమిషాలు స్నానం చేయండి. ఎక్కువసేపు స్నానం చేయడం వల్ల చర్మం జిడ్డును తొలగించి, చర్మం డీహైడ్రేట్ అవుతుంది. చాలా వేడి నీటికి బదులుగా వెచ్చని స్నానం చేయండి. ఇది శరీరంలోని సహజ నూనె పోకుండా కాపాడుతుంది.

మాయిశ్చరైజింగ్ సబ్బును ఉపయోగించండి మీరు ఉపయోగించే సబ్బు మొత్తాన్ని తగ్గించండి. అవసరమైతే, మీరు మాయిశ్చరైజర్‌లను కలిగి ఉన్న డోవ్, ఓలే, డేసిన్ వంటి ఉత్పత్తులను ఉపయోగించవచ్చు లేదా సెటాఫిల్, అక్వానిల్, అయిలాటం-ఎది మొదలైన సబ్బు రహిత క్లెన్సర్‌లను ఉపయోగించడాన్ని పరిగణించండి.

రసాయన ఉత్పత్తులను నివారించండి డియోడరెంట్ సబ్బు, పెర్ఫ్యూమ్ సబ్బు, ఆల్కహాల్ ఉత్పత్తులు మొదలైన వాటికి పూర్తిగా దూరంగా ఉండండి. ఇవి ఖచ్చితంగా మీ శరీరం దాని సహజ నూనెను కోల్పోయేలా చేస్తాయి.

నూనె స్నానం కొబ్బరి నూనెతో స్నానం చేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. అయితే, దీన్ని ఉపయోగించడం వల్ల బాత్రూమ్ చాలా జారుడు లేదా బాత్ టబ్ జారేలా ఉంటుంది, కాబట్టి దీనిని చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

చర్మాన్ని రుద్దవద్దు స్పాంజ్‌లు, స్క్రబ్ బ్రష్‌లు, గుడ్డలు మొదలైన వాటిని ఉపయోగించి చర్మాన్ని రుద్దడం మానుకోండి. మీరు వాటిని పూర్తిగా నివారించకూడదనుకుంటే, వాటిని తక్కువగా ఉపయోగించండి. స్నానం చేసిన తర్వాత, అదే కారణంతో మీ చర్మాన్ని మెల్లగా పొడి చేయండి. టవల్ తో చర్మాన్ని రుద్దకండి.

మాయిశ్చరైజర్ ఉపయోగించండి స్నానం చేసిన తర్వాత లేదా చేతులు కడుక్కున్న వెంటనే మాయిశ్చరైజర్‌ను అప్లై చేయండి. ఇది మీ చర్మ కణాల మధ్య ఖాళీని తగ్గిస్తుంది మరియు తేమను నిలుపుకుంటుంది. ఇది చర్మాన్ని మంచి స్థితిలో ఉంచుతుంది.

పెట్రోలియం జెల్లీ/క్రీమ్ పెట్రోలియం జెల్లీ లేదా ఇతర క్రీమ్‌ను ప్రభావిత ప్రాంతానికి పూయడం వల్ల కొంత జిగట ఏర్పడుకుంది. కాబట్టి దీన్ని తగ్గించుకోవడానికి, పెట్రోలియం జెల్లీ లేదా క్రీమ్‌ను కొద్ది మొత్తంలో తీసుకుని, ప్రభావిత ప్రాంతంపై అప్లై చేయడం వల్ల రెండు చేతులు మరియు ప్రభావిత ప్రాంతం అంటుకోకుండా ఉంటుంది.

చాలా గట్టిగా గీతలు పడకండి చర్మంపై ఎప్పుడూ గీతలు పడకుండా మాయిశ్చరైజర్‌ని ఉపయోగించడం ద్వారా ఎక్కువ సమయం దురదను నియంత్రించవచ్చు. ప్రభావిత ప్రాంతంలో చల్లటి నీటిని అప్లై చేయడం వల్ల దురద నుండి ఉపశమనం పొందవచ్చు.

ఇతర మార్గాలు: శీతాకాలం మరియు వేసవి సీజన్లలో సన్‌స్క్రీన్ అప్లై చేయడం ప్రయోజనకరం. షేవింగ్ చేయడానికి ముందు, కొన్ని నిమిషాల ముందు షేవింగ్ క్రీమ్ లేదా జెల్ మొదలైనవాటిని ముఖానికి రాసుకోండి మరియు కొంత సమయం తర్వాత షేవ్ చేయండి. బట్టలకు సువాసన లేని డిటర్జెంట్ ఉపయోగించండి మరియు ఫాబ్రిక్ సాఫ్టనర్ మొదలైన వాటిని ఉపయోగించకుండా ఉండండి. ఉన్ని వంటి చర్మానికి చికాకు కలిగించే దుస్తులను ధరించడం మానుకోండి.

చిన్న వయస్సుకే గుండెపోటు

ఇటీవలి కాలంలో గుండెపోటు సమస్య తీవ్రమౌతోంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలే పోతున్నాయి. మరీ ముఖ్యంగా గుండెపోటు వయస్సుతో నిమిత్తం లేకుండా వెంటాడుతోంది. చిన్న వయస్సుకే గుండెపోటు సమస్య రావడానికి కారణాలేంటో పరిశీలిద్దాం...

మనిషి ప్రాణం ఉందా లేదా అనేది గుండె చప్పుడుతోనే తెలుస్తుంది. ఆ చప్పుడు ఆగిందంటే ప్రాణం పోయినట్టే. అందుకే గుండెను ఎప్పుడూ చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. గుండె ఆరోగ్యంగా ఉన్నంతవరకూ గుండెపోటు సమస్య రాదు. ముఖ్యంగా డయాబెటిస్ రోగుల్లో గుండెపోటు ముప్పు ఎక్కువగా ఉంటుంది. చెడు ఆహారపు అలవాట్ల కారణంగానే గుండె సమస్యలైనా, డయాబెటిస్ ముప్పైనా తలెత్తుతుంది. రెండూ ఒకదానికొకటి ప్రభావితమై ఉంటాయి. డయాబెటిస్ రోగుల్లో బ్లడ్ షుగర్ స్థాయి సరిగ్గా లేకపోతే..బ్లడ్ ప్లెషర్ పెరుగుతుంది.

చిన్న వయస్సుకే గుండెపోటు సమస్య ఎందుకు: ప్రస్తుతం చాలామందిలో వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్య తలెత్తుతోంది. దీనికి కారణాలు చాలా ఉంటాయి. అందులో ప్రధానంగా డయాబెటిస్,చెడు ఆహారపు అలవాట్లు, రక్తపోటు ఉంటాయి. ముఖ్యంగా డయాబెటిస్ రోగులు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే గుండెపోటు ఎప్పుడూ వెంటాడుతూనే ఉంటుంది. బ్లడ్ షుగర్ ఎక్కువైతే రక్తపోటుకు కారణమౌతుంది. అధిక రక్తపోటు గుండెపోటుకు దారితీస్తుంది.

కొలెస్ట్రాల్ కారణం: చెడు ఆహారపు అలవాట్ల కారణంగా 35 ఏళ్ల వయస్సుకే కొలెస్ట్రాల్ ప్రధాన సమస్యగా మారుతుంది. డయాబెటిస్ సమస్య లేకపోయినా..కొలెస్ట్రాల్ ఉంటే అది గుండెపోటుకు కారణం కాగలదు. కొలెస్ట్రాల్ నియంత్రణ చాలా అవసరం. మసాలా అధికంగా ఉన్న తిండికి దూరంగా ఉండాలి. శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగితే..బ్లడ్ క్లాట్స్ వచ్చి..హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది.

మరో కారణం ఒత్తిడి. ఆధునిక జీవనశైలి, బిజి ప్రపంచం కారణంగా చాలామంది 25-30 ఏళ్ల వయస్సు నుంచే తీవ్రమైన ఒత్తిడికి లోనవుతుంటారు. ఫలితంగా మనకు తెలియకుండానే బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్ సమస్యలు తలెత్తుతాయి. ఈ పరిస్థితుల్లో స్మోకింగ్, మద్యం అలవాట్లుంటే గుండెపోటు సమస్య అధికమౌతుంది. డయాబెటిస్ ఉన్నప్పుడు గుండెపోటు ముప్పు నుంచి తప్పించుకోవాలంటే..బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉండాలి. శరీర బరువు కూడా అదుపులో ఉండాలి. పరిమితంగా వ్యాయామం చేయాలి. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రయత్నించాలి. వ్యాయామం కూడా మితంగా ఉండాల్సిన అవసరముంది.

ఈ ఆహారాలను రాత్రి సమయంలో తింటున్నారా..?

ఆరోగ్యం బాగుండాలంటే మంచి పోషకాలు ఉన్న ఆహారాలు తీసుకోవడం ఉత్తమం. ఇప్పుడున్న జీవనశైలి కారణంగా చాలా మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించాలంటే పోషకాలున్న ఆహారం తీసుకోవడం మంచిదంటున్నారు వైద్య నిపుణులు. అయితే కొన్ని ఆహారాలు ఎప్పుడు పడితే అప్పుడు తీసుకోకూడదు. ఉదయం కొన్నింటిని తీసుకుంటే రాత్రి సమయాల్లో కొన్నింటిని తీసుకోవాలి. అలాగే కొన్ని ఆహారాలకు రాత్రుల్లో దూరంగా ఉండటం మంచిది. మరికొన్ని ఆహారాలను ఏ సమయంలోనైనా తీసుకోవచ్చు. మన ఆరోగ్యానికి పనికొచ్చే కొన్ని టిప్స్ గురించి వైద్యులు వివరిస్తున్నారు. అందులో కొన్నింటిని మీకు తెలియజేస్తున్నాము.

రాత్రి సమయంలో తినకూడని ఆహారాలు: బిర్యానీ, మసాల ఆహారాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా బిర్యానీ వంటి వాటికి రాత్రిపూట దూరంగా ఉండాలి. చికెన్, మటన్ బిర్యానీలను అస్సలు తినకూడదు. ఇది ఆరోగ్యానికి నష్టాన్ని కలిగిస్తాయి. వీటిలో కొవ్వు క్యారలీలు ఎక్కువగా ఉండటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అందుకే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుకుంది అంతేకాదు రాత్రి సమయంలో వీటిని తినడం వల్ల సరిగ్గా జీర్ణం కావు.

బంగాళ దుంపలు: బంగాళదుంపలలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. వీటిని రాత్రుళ్లు తీసుకోకూడదు. శరీరానికి కావాల్సిన శక్తిని తక్కువ సమయంలో అందించే గుణం కలిగిన బంగాళదుంపలను బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకోవడం మంచిది.

పసుపు పాలు తాగుతున్నారా..?

పసుపు పాలు తాగడం చాలా మంచిది. కానీ, కొంతమంది మాత్రమే పసుపు రంగులో ఉన్న పాలు తాగకూడదు. అందరూ ఇష్టపడే ఆవు పాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. చాలా మందికి టీ, కాఫీలలో పాలు చాలా ముఖ్యమైన మూలం. సాధారణ పాలు తాగడం కంటే పసుపు పాలు తాగడం మంచిది. పసుపు పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ బి వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే, పసుపు పాలు అందరికీ సరిపోతాయని చెప్పలేము. ఇది కొందరికి హాని కలిగిస్తుందని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు పసుపు పాలు తాగడం మానుకోవాలి. పసుపులో ఆక్సలేట్ ఉండటం వల్ల కిడ్నీకి సంబంధించిన వ్యాధులు తీవ్రమై తీవ్ర ప్రభావాలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కడుపు ఉబ్బరం, కడుపులో మంట వంటి జీర్ణ సమస్యలు ఏవైనా ఉన్నా, పసుపు పాలు తాగకుండా ఉండటం మంచిది. ఎందుకంటే పసుపు రంగులో ఉన్న పాలు తాగడం వల్ల జీర్ణ సమస్యలు పెరుగుతాయి.

పసుపు పాలు తాగడం వల్ల శరీరం ఐరన్‌ను గ్రహించే సామర్థ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా, శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం పెరగకపోవచ్చు. కాబట్టి రక్తహీనతతో బాధపడేవారు పసుపు రంగులో ఉన్న పాలు తాగడం మానుకోవాలి.

రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉన్న రోగులు ఎప్పుడూ పసుపు పాలు తాగకూడదు. ఎందుకంటే పసుపులో ఉండే కర్కుమిన్ రక్తంలో చక్కెర స్థాయిని మరింత తగ్గిస్తుంది. అందువల్ల, రక్తంలో చక్కెర తక్కువగా ఉన్న రోగులలో సమస్య మరింత తీవ్రమవుతుంది.

వి ఎం ఆర్ డి ఏ నూతన కార్యదర్శిగా నియమితులైన టి. వేణుగోపాలరావు మంగళవారం మర్యాద పూర్వకంగా ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల ని మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం.

(రాజువాడ, విశాఖ సమాచారమ్ ప్రతినిధి. జి. రాంబాబు)

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం బి.కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు పర్యటించారు. గడపగడపకు వెళ్ళిన ఎమ్మెల్యే సంక్షేమ పథకాల ప్రజలకు అందుతున్నాయా లేదా అని వాలంటరీల విధివిధానాలు ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరు ఆనంద వ్యక్తం చేస్తున్నారని గ్రామంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని సమస్య పరిష్కారానికై సంబంధిత శాఖ వారిని ఆదేశించానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చెక్క చిన్నబాబు, తాతపూడి వీరభద్రరావు, వేమగిరి నాగబాబు, నడిగట్ల చింతలరావు, మొగిలి బాబ్జి, కర్రి దుర్గాప్రసాద్, పెండెం రవి, కొట్టేట రాజేష్, కొమ్ము చిన్నబాబు, జవ్వాది నాయుడు, కృష్ణ మాధవరావు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా కమిటీ ఏర్పాటు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా కమిటీ ఏర్పాటు జరిగింది.పార్వతీపురం లో జరిగిన సమావేశంలో ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా ఎమ్. రత్న కుమార్, ప్రధాన కార్యదర్శి గా డి.చంద్ర మౌళి, కోశాధికారిగా ఎం.డీ.ఫరూక్, ఉపాధ్యక్షులుగా కె.వి.నాగేశ్వరరావు, కె.చిన్నారావు, సంయుక్త కార్యదర్శులు గా సీహెచ్ సీతారాం ,కిల్లక రాజు, తాడంగి సాయిబాబు ,వల్ల సురేష్ ,కమిటీ సభ్యులు గా వి.శ్రీనివాసరావు, జి.చంద్ర మౌళి, కిల్లక పోలారావు, తదితరులు ఎన్నికయ్యారు.ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు ,సంచాయితీ రాజ్ ఈశ ఎం.వీ.ఆర్ కృష్ణజి మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేసి, ఈమన్యం ప్రాంతాల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా వేదిక పనిచేయాలని సూచించారు.

గిరిజన విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు

పార్వతీపురం, (విశాఖ సమాచారం): గిరిజన విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలు ఈ నెల 16వ తేదీ నుండి జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. జన జాతీయ గౌరవ దినం సందర్భంగా పార్వతీపురం గిరిజన సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్వతీపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఒక్క రోజు జరుగుతుందని చెప్పారు. ఈ నెల 12వ జిల్లాలో వాలుగు క్లస్టర్ లో పోటీలు నిర్వహించి అందులో విజేతలు, ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా పోటీలకు పంపిస్తారని తెలిపారు. సుమారు 4 వందల మంది విద్యార్థులు పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాడ్మింటన్, అథ్లెటిక్స్ తోపాటు, వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, డాన్స్ మొదలగు విభాగాలలో పోటీలు జరుగనేని, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో విజేతలు ఈ నెల తేది 18 నుండి 21 వరకు విశాఖ పట్టులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. క్రీడలు పర్యవేక్షణ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ యం. వాసుదేవరావు నాయుడు ఆధ్వర్యంలోను, సాంస్కృతిక విభాగం సంబంధించి పోటీలు సి.హెచ్. మోహన్ రాయుడు ఆధ్వర్యంలో జరుగనున్నాయని తెలిపారు.

ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి బండారు

పరవాడ, (విశాఖ సమాచారమ్): జిపిఎంసి 79 వ వార్డు లంకెలపాలెం శ్రీ అభయాంజనేయ స్వామి9వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మరియు 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనలో సుమారు 2000 మంది పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

విశాఖపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని స్థానిక చిన్నమాంబ పార్కు వద్ద ఉన్న అయ్యప్ప స్వామి గుడిలోని అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజను రవి గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ పడిపూజ లోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అయ్యప్పస్వామి మాలధారణ తో స్వాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప స్వామి నామస్వరనతో మారుమ్రోగింది ఈ సంద ర్భంగా రవి గురుస్వామి మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం కూడా అయ్యప్ప దయవల్ల ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరం కూడా ఇంత అత్యంత వైభవంగా కార్యక్రమం జరగడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు తమకు సహకరించిన అయ్యప్ప భక్తులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, తమ యొక్క ప్రోత్సాహంతోనే ఈ కార్యక్రమం ఇంత అత్యంత వైభవంగా నిర్వహించగలిగామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ .జోగ వీరవెంకటరమణ ,సెక్రటరీ. పెండ్యాల చిన్న సూర్యరావు ,కోశాధికారి వెలుగూరి వీరబాబు ,చక్క సుబ్రమణ్యం, అర్.వెంకట్రావు, జి.వ్వో. విజయంద్రావు, కె.నూకరాజు, డి. కొండలరావు, సుమారు 600మంది స్వాములు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-25, తేది. 10.11.2022

పని పేరు: డిసిఎంటీ డివిజనల్ ఇంజనీరు/ట్రాక్/వాల్తేరు పరిధి నందు దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం.1 నకు ఆనుకుని రైల్వే ప్రాపెర్టీస్ ఫార్క్స్, పార్క్స్, రైల్వే ప్రాపెర్టీస్ ఫార్క్స్, బ్యారికేడ్ ప్రత్త పొందించిన నిర్మాణం & ప్లాట్ ఫారం నెం. 4నకు ఆనుకుని ప్రాపెర్టీస్ ఫార్క్స్, బ్యారికేడ్ నిర్మాణం యొక్క ఎలక్ట్రిఫికేషన్.

టెండరు విలువ: ₹ 9,16,169/-, జరీ సెక్యూరిటీ: ₹ 18,200/-, పూర్తి చేయు కాలం: 60 రోజులు.

టెండరు బుగోలు తేది & సమయం: 09.12.2022లో 1330 గంటలకు, టెండరు తెరచు తేది & సమయం 09.12.2022లో 1600 గంటలకు

పూర్తి వివరములు మీ దగ్గర దా॥ప్రాపెర్టీ ఇంజనీరు వద్దనుండి వెబ్సైట్: http://www.ireps.gov.in

పైన్న సూచిత జాబ్ కోసం టెండర్ నుమరియు సవరణలకొరకు టెండరుదారులు సూచన. వీరందరి డివిజనల్ ఎంజినీర్ జనంకొరకు రు. వాల్తేరు

PR-699/N/22-23

స్వాతంత్ర సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మ జయంతి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ద్రాక్షారామ గ్రామానికి చెందిన భారతదేశ స్వాతంత్ర్య సమరయోధురాలు దేశ బాందవి.స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన మొట్టమొదటి ఆంధ్ర మహిళ.సమాజసేవక, స్త్రీ జనోద్ధరణకు కృషి చేసిన మహిళ దువ్వూరి సుబ్బమ్మ అని నియోజకవర్గం దీప్తి సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. దువ్వూరి సుబ్బమ్మ 141వ జయంతి సందర్భంగా ద్రాక్షారామ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం యాట్ల మాట్లాడుతూ సుబ్బమ్మ ద్రాక్షారామ గ్రామంలో 1881 సంవత్సరం నవంబర్ 15న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఈమెకు చిన్న తనంలోనే బాల్య వివాహం జరగడం. చిన్న తనంలోనే భర్తను కోల్పయి బాల్య వితంతువు అయ్యింది. సుబ్బమ్మ స్వాతంత్ర్యోద్యమం వైపు అడుగులు వేసి కాకినాడలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ సమావేశంలో పాల్గొని సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని లక్ష్యంగా బలపరుస్తూ ఆనర్గళంగా మాట్లాడింది. ఈమె మాట చాలా గంభీరంగా ఉండడం వల్ల మైకులు లేకపోయినా ఆమె ప్రసంగించే ఉపన్యాసం చాలా దూరం వినిపించేది. ఈమె పాడిన పాటలు ఆంగ్లేయులకు వినిపించకుండా దవ్వులు వాయించేవారు. ఈమె 1922లో సహాయ నిరాకరనోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఈమె ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నపుడు ఆమెను ఆంగ్లేయులు నిర్బంధించి, క్రమణ చెబితే విడిచి పెడతామన్నప్పుడు నా కాలి గోరు కూడా అలా చేయదు అని నినాదంగా చెప్పిన ధైర్యవంతురాలు అని తెలిపారు.ఇటువంటి మహనీయురాలు ద్రాక్షారామ లో పుట్టడం మన నియోజకవర్గానికే గర్వకారణం అని తెలిపారు. మన నియోజకవర్గం ఆదపడుచుగా పేరు గాంచిన సుబ్బమ్మ గారి జయంతి కార్యక్రమం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈకార్యక్రమంలో కొట్టగల్ల భీమశంకర్, ఏళ్ళమెల్లితాంబాబు, వీరు బండి,గూటాల భీమ శంకరం, ముద్రగడ శ్రీను, నాయుడు ప్రసాద్, షేక్ మున్నా, మేడి సెట్టి శ్రీనివాస్, చీకట్ల భీమన్న, అల్లం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

టెండర్ నోట్ లో

రైల్వేస్ యొక్క టెండర్ యొక్క టెండరు నోటీసులు మరియు టెండర్ వివరములు మా వెబ్సైట్లో www.scrailwaysindia.gov.in నందు మరియు చూడవచ్చు.

విజయనగరం డివిజన్ యందు లస్-టెండర్స్ టెక్నికల్ బిడ్స్ ఆన్లైన్ ద్వారా జారీ చేయుట కొరకు ఫైనెన్షియల్స్‌ను నియమించుట కొరకై ప్రకటన నోటీసు నెం. 03/2022 ఎటిఎంఎంఎస్ తేది : 14-11-2022

AS2022/2022

విజయనగరం డివిజన్ యందు బిగువ తెలియని ప్రైవేట్ వ్యక్తి మధ్య లస్ టెండర్స్ పైన టెక్నికల్ బిడ్స్ జారీ చేసింపుకు ఫైనెన్షియల్‌గా దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్, విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరపున దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఫైనెన్షియల్‌గా పంచేందుకు కుదుటకు అనగా అప్పటివారిదురంగా 31.03.2023 వరకు కుదుటంద. మరియు మొబిల్ నెట్‌వర్క్ ద్వారా సమాచారమిచారం పొందిగించుకుంటుంది. నియమించబడిన ఫైనెన్షియల్‌గా ప్రైవేట్ ఆపరుంతో వేరేగాను చెప్పాంద. మరియు సదేటీలం స్క్రీన్ కాగ్యాలు బ్యాడా పిత్రసులు టెక్నికల్ ముందుభాగం మొత్తాన్ని లోపల రూపంలో చెప్పిస్తుంద.

ఆలోచనలకి టెక్నికల్ పెండింగ్ పెట్టిన (ఇబిఎంలు) బ్యాడా తిరిగాలు ప్రయోజకులకు విజయవాడ డివిజన్ యందు టెక్నికల్ జారీ చేయుట కొరకు విజయవాడ డివిజన్ యందలి బగువ ప్రైవేట్ వ్యక్తి మధ్య అవకాశం కల్పించబడుచున్నది.

క్ర.సం.	స్టేషన్ పేరు	స్టేషన్ కోడ్‌లో	అవసరమైన ఫైనెన్షియల్ సంఖ్య
1	విజయవాడ	ఎస్ఎన్ఎం-2	4
2	గుణదల	ఎస్ఎన్ఎం-3	1
3	నోవాడాబాలెం	ఎస్ఎన్ఎం-5	1
4	ఒంగోలు	ఎస్ఎన్ఎం-3	3
5	చీరాల	ఎస్ఎన్ఎం-4	1
6	బాపట్ల	ఎస్ఎన్ఎం-5	1
7	నిడుబ్రోలు	ఎస్ఎన్ఎం-5	2
8	తెనాలి	ఎస్ఎన్ఎం-3	2
9	పమర్రేడ్డి	ఎస్ఎన్ఎం-5	1
10	పిడూరు	ఎస్ఎన్ఎం-3	1
11	తాడేపల్లి గూడెం	ఎస్ఎన్ఎం-4	2
12	నిడదవోలు	ఎస్ఎన్ఎం-4	1
13	రాజమండ్రి	ఎస్ఎన్ఎం-3	2
14	ధర్మవరపాడి	ఎస్ఎన్ఎం-5	1
15	అమలాపురం	ఎస్ఎన్ఎం-5	1
16	పెద్దాపురం	ఎస్ఎన్ఎం-3	2
17	కాకినాడ టౌన్	ఎస్ఎన్ఎం-3	1
18	కాకినాడ పోర్ట్	ఎస్ఎన్ఎం-4	1
19	యలమంచిలి	ఎస్ఎన్ఎం-5	1
20	అనకాపల్లి	ఎస్ఎన్ఎం-4	1
21	తుని	ఎస్ఎన్ఎం-5	2
22	శ్రీకుమరం రోడ్	ఎస్ఎన్ఎం-3	1
23	భీమవరం జంక్షన్	ఎస్ఎన్ఎం-4	2
24	పర్వతపురం	ఎస్ఎన్ఎం-4	1

ఈ ప్రకటన పాల్గొనుటకు మరియు దరఖాస్తు దక్షిణ మధ్య రైల్వే వెబ్సైట్ www.scr.indianrailways.gov.in యందు లభించును.

1. సంబంధిత దరఖాస్తు పొందుటకు ఈ కాగ్యాలయము నందు పేర్కొనుట తేదీలు	21-11-2022 గం. 10.00 నుండి
2. దరఖాస్తులు సమర్పించుటకు చివర తేదీ	01-12-2022 (గురువారం) గం. 17.00 వరకు
3. దరఖాస్తులు సమర్పించు ప్రదేశము	సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయము, బార్క్ టౌన్, రీజనల్ వారి కార్యాలయం కాంపౌండ్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ-1

గమనిక : దరఖాస్తు ప్రతులను పై వెబ్సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవలసినది.

ఎస్ఎన్. డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.

A1343

విజయనగరం రెవెన్యూ డివిజన్ పరిధిలోకి నెల్లిమర్ల!

విజయనగరం: చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న నెల్లిమర్ల మండలాన్ని విజయనగరం రెవెన్యూ డివిజన్ పరిధిలో మిళితం చేసేందుకు అనుగుణంగా సంబంధిత ప్రాథమిక నోటిఫికేషన్‌ను జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి జారీ చేశారు. ప్రభావిత వ్యక్తులు అభ్యంతరాలు, సూచనలను నెల రోజుల్లోగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తెలుగు లేదా ఆంగ్లంలో అందజేయాలని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్లో పేర్కొన్న మేరకు సంబంధిత ప్రతిపాదనలు ఉన్న నోటీసులను చీపురుపల్లి, విజయనగరం ఆర్డీవోలకు, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, ఎంపీడీవోలకు కలెక్టర్ జారీ చేశారు. నవంబర్ 10వ తేదీ నుంచి నెల రోజుల గడువు వర్తిస్తుందని స్పష్టం చేశారు.

క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న ప్రజాప్రతినిదులపై సుప్రీంకోర్టుకు కీలక నివేదిక



న్యూఢిల్లీ: వివిధ క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న ఎంపీలు ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులకు సంబంధించి సుప్రీంకోర్టుకు కీలక నివేదిక అందింది.ఎంపీలు ఎమ్మెల్యేల వంటి ప్రజాప్రతినిధులపై దాఖలైన పలు క్రిమినల్ కేసులు ఐదేళ్లకు మించి పెండింగ్లో ఉన్నాయని సుప్రీంకోర్టుకు అమికస్ క్యూరీ సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా తాజాగా నివేదించడం సంచలనం సృష్టిస్తోంది.ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులకు సంబంధించి ఐదేళ్లకు పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయి కాబట్టి కింది కోర్టుల్లో తొలుత వాటిని విచారించాలని హన్సారియా సిఫార్సు చేశారు. ప్రజాప్రతినిధులపై కేసులను విచారించాకే కింద కోర్టులు ఇతర కేసులను తీసుకోనేలా ఉత్తర్వులు జారీ చేయాలని సిఫార్సు చేశారు.ముందుగా సిట్టింగ్ ప్రజాప్రతినిధులకు సంబంధించిన కేసుల విచారణను చేపట్టాలని హన్సారియా సుప్రీంకోర్టును కోరారు. ప్రజాప్రతినిధులపై కేసులను త్వరగా విచారించాలని కోరుతూ బీజేపీ నేత న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుల విచారణలో భాగంగా సుప్రీంకోర్టు విజయ్ హన్సారియాను అమికస్ క్యూరీగా నియమించింది. దీంతో ఆయన తాజాగా న్యాయస్థానానికి కీలక సిఫార్సులతో 40 పేజీల నివేదికను సమర్పించారు. సీబీఐ ఈడీ కేసుల విచారణ ఎంతవరకు వచ్చిందో తెలుసుకోవడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటుచేయాలని తన నివేదికలో సిఫార్సు చేశారు.ఇప్పటివరకు ప్రజాప్రతినిధులపై కేసుల వివరాలను తెలంగాణతోపాటు 9 హైకోర్టులు పంపలేదని ఆయన తెలిపారు. 16 హైకోర్టులు మాత్రమే వాటిని అందజేశాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో విజయవాడలోని స్పెషల్ కోర్టులో ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా 92 కేసులు ఉన్నాయని తెలిపింది. అందులో 50 కేసులు 5 ఏళ్లకు పైబడినవేనని నివేదికలో తెలపడం గమనార్హం.మొత్తం మీద ఎంపీలు/ఎమ్మెల్యేలపై 121 సీబీఐ కేసులు ఉన్నాయని విజయ్ హన్సారియా తన నివేదికలో వెల్లడించారు. వాటిలో 51 మంది ఎమ్మెల్యేలు 112 మంది ఎంపీలు నిందితులుగా ఉన్నారని పేర్కొన్నారు. వీటిలో 58 కేసుల్లో జీవితఖైదు పడటానికి వీలుందన్నారు. 45 కేసుల్లో ఇంకా అభియోగాలే నమోదు చేయలేదని వెల్లడించారు.

ఎంపీలకు వ్యతిరేకంగా 51 ఈడీ కేసులు ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలపై 71 మనీలాండరింగ్ కేసులు పెండింగ్లో ఉన్నట్లు హన్సారియా సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

సుప్రీంకోర్టుకు విజయ్ హన్సారియా చేసిన సిఫార్సులు:

ఎంపీలు ఎమ్మెల్యేలపై ఉన్న కేసులను విచారిస్తున్న కోర్టులు ముందుగా వాటిపైనే విచారణ చేయాలి. అవి పూర్తయ్యాకే వేరే కేసుల జోలికి వెళ్లాలి. సీఆర్పీసీ సెక్షన్-309 ప్రకారం రోజువారీగా ఈ కేసుల ట్రయల్ చేపట్టాలి. ఇందుకు సంబంధించిన పని విభజనను సంబంధిత హైకోర్టు లేదా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జీలు 2 వారాల్లో పూర్తిచేయాలి.- అసాధారణ అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎప్పుడూ కేసుల విచారణను వాయిదా వేయకూడదు. నిందితులు వాయిదా కోరినా అందుకు కారణాలను రికార్డు చేసుకోవాలి.- కేసుల విచారణ వాయిదాలు పడకుండా ప్రాసిక్యూషన్ డిఫెన్స్ న్యాయవాదులు సహకారం అందించాలి.- కేసుల విచారణ కోసం సంబంధిత జిల్లా సెషన్స్ జడ్జీతో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రత్యేక కోర్టులో కనీసం ఇద్దరు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాలి. రాజకీయ ఒత్తిళ్లతో విచారణ వేగంగా జరగడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సహకరించకపోతే.. దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోర్టు నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలి.- ఒకవేళ నిందితులే విచారణలో జాప్యానికి కారణమైతే వారి బెయిలు రద్దు చేయాలి.- మరణశిక్ష లేదా ఏడేళ్లు అంతకుమించి జైలుశిక్ష పడటానికి వీలున్న కేసులను ముందుగా విచారించాలి.- ప్రస్తుతం పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు సంబంధించిన కేసుల విచారణకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

- కోర్టులు ఆదేశించిన రోజు నిందితులను హాజరుపరిచే బాధ్యతను సంబంధిత పోలీసుస్టేషన్ అధికారికి ఇవ్వాలి. నిందితులను తీసుకురాకపోతే కోర్టులు నాన్బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలి. నిందితులు సాక్షులను కోర్టు ముందు హాజరుపరచడంలో ఏపలమైతే కోర్టులు నివేదిక కోరాలి.- వేగవంతంగా కేసులను పరిష్కరించేందుకు సాక్షుల విచారణ నిందితుల హాజరుకు సాధ్యమైనంత వరకు కోర్టులు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి.- ఇవే సిఫార్సులను ఈడీ సీబీఐ ఎసీబీ కేసులకూ అమలు చేయాలి. ఎవరైనా వాటిని ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలి.- పెండింగ్లో ఉన్న ఈడీ సీబీఐ కేసుల పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదంటే హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో పర్యవేక్షణ కమిటీ ఉండాలి.

జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన డైపా అరుణ్ కుమార్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ జీవీఎంసీ కమిషనర్ను. సీనియర్ బార్ కౌన్సిల్ మెంబెర్, శ్రీ డైపా అరుణ్ కుమార్ గారు. ఈరోజు సాయంత్రం తన ఛాంబర్ లో కలిసి అభినందనలు తెలియజేశారు... బార్ కౌన్సిల్ పై కొన్ని విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వి చిన్నారావు బంటు కృష్ణారావు బుడుమూరు గోవింద్ గారపాల్గొన్నారు.

పిల్లలలో మయోపియా పై అవగాహన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): మయోపియాతో పోరాడటానికి ఎల్వీప్రసాద్ తమ ప్రత్యేక పిల్లల నేత్ర సంరక్షణ మయోపియా కేంద్రాలద్వారా వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అని ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య నిపుణు పేర్కొన్నారు.

ప్రస్తుత డిజిటల్ పర్యావరణ వ్యవస్థ, ముఖ్యంగా పిల్లలకు పెరిగిన డిజిటల్ ఎక్స్పోజర్, మరింత ఇంటిలోపలే ఉంటున్న జీవనశైలితో కోవిడ్-19 మహమ్మారి, ప్రగాఢమైన సమీప పని కార్యకలాపాలలో నిమగ్నమవడం విద్యా నైపుణ్యాన్నికై శ్రమించడం - మితిమీరిన హెరీంవర్క్ మరియు నియమితంగా సాయంత్రాలు ఆలస్యంగా, లేదా ఎంట్రన్స్ పరీక్షలకై పాఠశాల సమయాలకు ముందుగా ఉండే కోచింగ్ తరగతులకు హాజరుకా పోవడం విద్యార్థులను మయోపియాకు దారితీసే సూర్యకాంతి మరియు ఆరుబయట కార్యకలాపాలనుంచి దూరిస్తున్నది. తక్కువ నేపు నిద్రపోవడం పోషకాహార లోపం కూడా మయోపియా అభివృద్ధికి సంబంధం కలిగి ఉన్నాయి. మయోపియా కుటుంబచరిత్ర ఉన్న పిల్లలకు తల్లితండ్రులలో లేదా తాతలు నాయనమ్మ అమ్మమ్మలలో ఒకరికి మయోపియా ఉండటం మయోపియా అభివృద్ధి చెందే ప్రమాదం అధికంగా ఉంటుంది.

ప్రస్తుత ప్రాబల్యం రేటు ప్రకారం, 2050 నాటికి భారతదేశంలోని పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న 10 మంది పిల్లలలో కనుందికి (15%) మయోపియా వచ్చే అవకాశం ఉన్నది చిన్న వయసులో మయోపియా వచ్చిన పిల్లలలో మయోపియా పురోగతి వేగవంతంగా ఉంటుంది. దాదాపు 4% భారతీయ మయోపీలకు శాశ్వతంగా ఉంటాయి," అనికూడా అన్నారు డా సద్దేవా. చూపు పోవడానికి దారితీయగల జటిలతలు

మయోపియా నియంత్రణ మరియు నిర్వహణ:

వార్షిక కంటిపరీక్ష:-

పగలు ఆరుబయట కార్యకలాపాలను ప్రోత్సహించండి: - తక్కువ స్క్రీన్ సమయం:

-20-20-20 నిబంధన:

పాఠశాలలు: 60 నిమిషాల విరామ సమయం మరియు శారీరిక వ్యాయామానికి కనీసం ఒక సెషన్ ఉండాలి.

ప్రజా అవగాహన: -ఆరోగ్య సంరక్షణ:

నిమ్మగడ్డ ప్రసాద్ చిల్డ్రన్ ఐ కేర్ సెంటర్: విశాఖపట్నంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో 2007 నవంబర్ 3వ తేదీన నిమ్మగడ్డ ప్రసాద్ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్ ప్రారంభించబడింది అని వైద్యులు తెలిపారు.

చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో కుమ్మరి, శాలివాహన కమిటీ క్రాఫ్ట్రా ఏర్పాటు చేసినందున కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఎం. పురుషోత్తం, డైరెక్టర్ డీ. అర్జున వెంకటరావు జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున వారిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుమ్మరి, శాలివాహన వంటి చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. జిల్లా లో కుమ్మర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు .

ఈ కార్యక్రమంలో కుమ్మరి, శాలివాహన సంఘ సభ్యులు డీ. చిరంజివి, ఎం. సత్యనారాయణ, బి. అప్పలరాజు, కే. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలతో లక్షలాది కుటుంబాల్లో ఆనందం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు ఆనందంతో ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. కశింకోట మండలం ఎస్.జి.పాలెం గ్రామంలో మంగళవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులైన వారికి ఆయన లబ్ధి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ నవరత్నాలను అందుకుంటున్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని, దీనివలన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మరింత బలం చేకూరుతోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులను కూడా లెక్కచేయకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఆయన అన్నారు. కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులైన వారందరికీ లబ్ధి అందిస్తున్నది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని అమర్నాథ్ చెప్పారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవితాలను సుఖమయం చేసుకోవాలని ఆయన సూచించారు. సాంకేతిక సమస్యల వలన పథకాలు అందని వారు తమ సమస్యలను మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా, సాధ్యమైనంత త్వరగా ఆయా సమస్యలను పరిష్కరించాలని మంత్రి అమర్నాథ్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ గ్రామంలో అంగన్వాడీ భవనానికి మంత్రి అమర్నాథ్ వెళ్లి అక్కడి చిన్నారులకు జగనన్న గోరుముద్ద తినిపించారు.

ఈ కార్యక్రమంలో కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, వైస్ ఎంపీపీ నమ్మి మీనా గణేష్, సర్పంచ్ కలిగట్ల నూకరత్నం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, మలసాల కిషోర్, మళ్ళ బుల్లి బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరకా సాము నాయుడు, కే బాపు నాయుడు, ఆర్.వి.రమణ, వార్డు మెంబర్లు, గ్రామ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలవడానికి జీజేపీ నాయకులు రామ్‌కుమార్ వెళ్లారు. మోదీ ఆయనను గుర్తించి హవార్యూ రామ్‌కుమార్ అని ఆప్యాయంగా పలుకరించారు.
(విశాఖపట్నం, విశాఖ సమాచారమ్)

మీ ఆరోగ్యాలు మీరే కాపాడుకోవాలి... చేతులెత్తేసిన నాయకులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడ పరిస్థితి చూస్తుంటే చాలా అధ్వానంగా తయారయింది. నిత్యం పండల కొలది బొగ్గు లారీలు పరవాడ మీదుగా బొగ్గు రవాణా చేస్తూ, గుంతల పడ్డ రోడ్ల పైన లారీ నుండి జారిపడ్డ బొగ్గు ధూళి వలన ప్రజలు అనారోగ్య పాలవుతున్న, మీ ఆరోగ్యాలు మీరే కాపాడుకోవాలి అంటున్న నాయకులు. ఎన్నిసార్లు ప్రజల సమస్యలను పత్రికల్లో ప్రచురించిన స్పందించిన ప్రజాప్రతినిధులు, మండల ఆఫీసు, సబ్ స్టేషన్, ఉటగడ్డ జంక్షన్ వద్ద రోడ్లు భారీగా గుంతల పడి వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలపై తెచ్చుకుంటున్నారో ఎమ్మెల్యే కు కనిపించడం లేదా, ఎటువంటి అభివృద్ధి పనులకు ముందుకు రావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎటువంటి సమాచారం లేకుండా గ్రామసభలు ఏర్పాటు చెయ్యటం కాదని, గ్రామంలో ఎమ్మెల్యే , స్థానిక ప్రజా ప్రతినిధులు గడపగడపకు తిరిగి బొగ్గు దూళి వల్ల ప్రతి ఇంట మహిళలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో, ఎంతమంది అనారోగ్య పాలవుతున్నారో తెలుసుకోవాలని పరవాడ ప్రజల కోరిక. దీనిపై ప్రతిపక్షం కూడా స్పందించకపోవడం ఆశాస్పదంగా ఉందని విమర్శన.

హీరో కృష్ణ మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు, తెలుగు ప్రేక్షకులకు బాధాకరం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): హీరో కృష్ణ మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు, తెలుగు ప్రేక్షకులకు ఎంతో బాధాకరమని మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రింగురోడ్డులోగల డీపీఆర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని నెలలుగా అక్కినేని నాగేశ్వరరావు స్వర్గస్తుల్కైన దరిమిలా చలన చిత్ర పరిశ్రమ అనేక మంది సినీ దిగ్గజాలను కోల్పోయింది. దిలీప్‌కుమార్, లతామంగేష్కర్, కన్నడ హీరో పునీత్‌రాజ్‌కుమార్, కృష్ణంరాజు, విజయనిర్మల, బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సిరివెన్నెల, గొల్లపూడి మారుతీరావు, కృష్ణకుమారి, నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్ ఇలా పలువురు సినిరంగానికి చెందిన హేమాహేమీలను కోల్పోయామన్నారు. కృష్ణ సాహసాపేతమైన నటుడు, నిర్మాత అన్నారు. ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య ప్రముఖంగా ఉన్నరోజుల్లో కూడా ఆదుర్తి సుబ్బారావు కృష్ణ ను తేనెమనసుల ద్వారా తెలుగు పరిశ్రమకు హీరోగా పరిచయం చేశారన్నారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ వంటి పెద్ద హీరోల సమయంలో కూడా కృష్ణ తన స్వశక్తిమీద సాహసమైన నిర్మాతగా చిత్రాలను నిర్మించడమేకాక వందలాది చిత్రాల్లో విభినమైనటువంటి వేషాలు వేశారరన్నారు. ఎన్టీఆర్ అల్లూరి సీతామరాజు సినిమాను నిర్మించాలని అనుకున్నప్పుడు కథకు చారిత్రాత్మక విషయాలను సేకరిస్తూ నిర్మాణాన్ని వాయిదా వేసుకుంటువచ్చారని, ఆ సమయంలో కృష్ణ అదే సినిమాను నిర్మించి విజయం సాధించడం ఒక చరిత్ర అన్నారు. తరువాత కొంతకాలానికి ఎన్టీఆర్ తన కోరికను తీర్చుకోవడానికి అల్లూరి సీతారామరాజు సినిమాను నిర్మించాలని అనుకున్నారు. పరుచూరి బ్రదర్స్ కథాచర్చల్లో పాల్గొంటున్న సమయంలో కృష్ణ తీసిన సీతామరాజు సినిమాను ఒకసారి చూడాలని ఎన్టీఆర్‌ను కోరగా దీంతో కృష్ణకు సమాచారం ఇచ్చి ఆ సినిమా ప్రదర్శన ఏర్పాటుచేయమన్నారు. కృష్ణ మహదానందంతో ఈ సినిమా ప్రదర్శన ఏర్పాటు చేయగా ఎన్టీఆర్ పూర్తిగా చూసి కృష్ణను అభినందిస్తూ చాలా గొప్పగాతీశావని, ఈ సినిమాను మరలా నేను తీయాల్సిన అవసరంలేదని కృష్ణను ఎన్టీఆర్ అభినందించారు. ఆ విధమైనటువంటి సంబంధాలను కృష్ణ అందరి హీరోలతో కూడా కొనసాగించారన్నారు. అలాగే తాను ప్రతిపక్ష నాయకునిగా అనేక ఫంక్షన్లకు వెళ్లినప్పుడు కృష్ణ ఎంతో సంస్కారంతో లేచినిలబడి తనను కౌగిలించుకొనేవారని గుర్తు చేశారు. చాలా ఆరుద్కెన తెలుపుదనంతో, బట్టతలతో ప్రకాశవంతంగా కృష్ణ కనిపించేవారన్నారు. అలాగే మాజీ ఎంపీ ఎఎస్ఆర్ఎస్ అప్పలనాయుడు ఆహ్వానంతో అనకాపల్లిలో సత్యనారాయణ సినిమా థియేటర్‌ను మరియు పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను కృష్ణ చేతులమీదుగా ప్రారంభించారన్నారు. కృష్ణ మనమధ్య భౌతికంగా లేకపోయినా అతని చిత్రాలు, అతను సృష్టించిన చరిత్ర చలనచిత్ర పరిశ్రమలో ఎన్నటికీ చిరస్థాయిగా ఉండిపోతాయని దాడి వీరభద్రరావు పేర్కొన్నారు.

కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వేపక్కాగా నిర్వహించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కుష్టు వ్యాధి నివారణపై నవంబరు 15 నుండి డిసెంబరు 5వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బాగాది జగన్నాథ రావు అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం సర్వే నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సోమ వారం కర పత్రంను ఆవిష్కరించారు. సర్వేలో ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం, పురుష వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించాలని తెలిపారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉన్నవారు, కనుబొమ్మలు, రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనుబొమ్మలు మూతపడటం లాంటివి ఎవరికైనా ఉంటే వారు స్వచ్ఛందంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ఆరోగ్య కేంద్రంకి వచ్చి వివరాలను అందించాలని అన్నారు. కుష్టు వ్యాధి సులభంగా అంటుకునే అంటు వ్యాధి కాదని, ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించి దీర్ఘకాలిక వ్యాధి అని వివరించారు. క్షయ వ్యాధికి కారకమైన మైక్రో బాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వస్తుందని చెప్పారు. వైద్య శాస్త్రం ఎంతో అభివద్ధి చెందినా ఇంకా సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల నిరాదరణ కొనసాగుతూనే ఉందని, పూర్వకాలంలో ఈ వ్యాధికి సరైన మందు ఉండేది కాదని వివరించారు. 1873 లో హన్సన్ అనే నార్వే శాస్త్రవేత్త ఈ వ్యాధికి కారకమైన సూక్ష్మజీవిని కనుగొన్నాడని తెలిపారు. దీని వలన శాశ్వతమైన అంగవైకల్యం కలుగుతుందన్నారు. ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదించాలని వివరించారు. జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కుష్టు వ్యాధి చర్మం అసలు రంగు కంటే ముదురు లేదా లేత రంగులో ఉండే మచ్చల ద్వారా ఈ వ్యాధిని గుర్తిస్తారన్నారు. ఈ వ్యాధిని నిర్లారించడానికి చర్మ లేదా నరాల బయాప్సీ చేసి వ్యాధిని నిర్ధారించవచ్చని ఆయన పేర్కొన్నారు. వ్యాధిని అదుపుచేయుటకు యం.డి.టి మందులను ఆరోగ్య కార్యకర్తలు ఉచితంగా పంపిణీ చేస్తారని, వాటిని వాడవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి ధవళ భాస్కరరావు., డా.వినోద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 30 న పట్టభద్రుల నియోజక వర్గం ఓటర్ల తుది జాబితా

విజయనగరం: పట్టభద్రుల నియోజక వర్గం ఓటర్ల తుది జాబితాను డిసెంబర్ 30 న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి తెలిపారు. నవంబర్ 7 తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిందని , అప్లైన్ ద్వారా, భౌతికంగా సుమారు 60 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని పరిశీలించి డూప్లికేషన్ , తప్పులున్న దరఖాస్తులను తిరస్కరణ చేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో మంగళవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో, ఈ ఆర్ ఓ లు,ఏ ఈ ఆర్ ఓ ల తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముసైదా ఓటర్ల జాబితా సు ఈ నెల 23 న ప్రచురించడం జరుగుతుందని, జాబితాను ఎన్నికల జిల్లా వెబ్సైటు నందు పెడతామని, తెలిపారు. 23 నుండి డిసెంబర్ 9 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు ఫైల్ చేయడం జరుగుతుందని, డిసెంబర్ 25 న క్లెయిమ్స్ ను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, స్థానం మార్పు కోసం ఒక కేంద్రాన్ని ప్రతిపాదించడం జరిగిందని, నామకరణం మార్చడానికి 18 కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని, కొత్తగా 25 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని తెలిపారు. రేషనలైజేషణ్ తర్వాత మొత్తం 64 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు. రాజకీయ పక్షాల నుండి అభ్యంతరాలుంటే రెండు రోజుల్లో రాత పూర్వకంగా తెలపాలని కలెక్టర్ కోరారు.

సమావేశం లో డి.ఆర్.ఓ గణపతి రావు, వై.సి.పి, టి.డి.పీ , బి.జే.పి. జనసేన , సి.పి .ఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వివాదాలకు తావు లేకుండా పక్కాగా రీ సర్వే

పాడేరు (హుకుంపేట), (విశాఖ సమాచారమ్): వివాదాలకు తావులేకుండా రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో రీసర్వే పై మండల సర్వేర్లు, గ్రామ సర్వేయర్లుతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఎటువంటి సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వెక్టరైజేషన్ సక్రమంగా జరగాలని స్పష్టం చేశారు. మండల సర్వేయర్లు, తాసిల్దార్లు భూమి మీదకు వెళ్లి అభ్యంతరాలను పరిశీలించాలని అన్నారు. సర్వేయర్లు ఎఫ్ఎంబిని దగ్గర ఉంచుకుని రీ సర్వే చేయాలన్నారు. ఎఫ్ఎంబి పై సర్వేయర్లకు, రెవెన్యూ అధికారులకు అవగాహన ఉండాలన్నారు. ముసాయిదా ల్యాండ్ రిజిస్టర్ లో చెందిన వారి పేర్లు, జాయింట్ పట్టాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీలు, గ్రామ సర్వేయర్లు, మండల సర్వేయర్లు, కలెక్టరేట్ ల్యాబ్ లో వెక్టరైజేషన్ చేయాలని చెప్పారు. రీసర్వే డేటాను నాణ్యతలు పరిశీలించి తహసిల్దార్ లాగిన్ నుండి ఆర్డీవో లాగిన్ పంపించాలని అన్నారు. రెవెన్యూ అధికారులు మ్యుటేషన్ వేగవంతం చేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఆర్డీవో బి. దయానిధి, సర్వే సహాయ సంచాలకులు వై .మోహన్ రావు , మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

20న దివ్యాంగులు వనభోజన కార్యక్రమం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఈనెల 20 వ తేదీ న దివ్యాంగులకు వనభోజనా కార్యక్రమాన్ని ఏర్పాటుకు దివ్యాంగుల సంఘం అధ్యక్షులు సురేష్ మీనన్ ముడసర్లోవ పార్క్‌లో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు . సంఘం అధ్యర్యంలో నిర్వహిస్తున్నామని సురేష్ మీనన్, ఎమ్మి రామరాజు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 7799593999, 9989537603. ఈ కార్యక్రమంలో గణేష్, తిరుపతి, ఈశ్వరరావు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

సనపల లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో బీసీల పాదయాత్ర

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ బిసిమెలు కోరి సనపల లక్ష్మీ నరసింహా పోస్టర్ ఆవిష్కరణ చేయడం ఆనందంగా ఉంది. ఉత్తర నియోజక వర్గ సమస్యలు పై బిసీల అభ్యుస్నతి కోసం వారు చేస్తున్న కృషి కి అభినందనలు. వారి పాదయాత్రకు ప్రజలు నగర వాసులు నుంచి మంచి మద్దత్తు ఉంటుందని ఆశిస్తున్నాను అన్నారు.

ఉత్తరాంధ్ర బి సి సంఘాల కన్వీనర్ డాక్టర్ సనపల లక్ష్మి నరసింహా మాట్లాడుతూ ఉత్తర నియోజక వర్గంలో సమస్యలు పై బడుగు బలహీన జన జాగృతి యాత్ర పేరిట వచ్చే నెల 14 నుంచి యాత్ర చేస్తున్నట్లు ఉత్తరాంధ్ర బి సి సంఘాల కన్వీనర్ డాక్టర్ సనపల లక్ష్మీ నరసింహా చెప్పుకొచ్చారు. స్థానికుడిగా విశాఖ ఉత్తర నియోజక వర్గంలో అనేక సమస్యలు పై అవగాహన ఉండని అందుకే వాటిపై ప్రజలను కలుపుకొని తన యాత్ర కొనసాగిస్తు నట్లు చెప్పారు. గౌరవ మేయర్ హరి వెంకట కుమారి చేతులు మీదుగా బడుగు బలహీన జన జాగృతి యాత్ర పోస్టర్ విడుదల చేయడం ఆనందంగా ఉంది .విశాఖ లో ప్రతి బిసి సోదరుల ఆదరణ అభిమానం ఇలాగే ఉండాలని కోరారు.ఉత్తరాంధ్ర లో వెనుకబడ్డ బిసి కులాలను కలుపుకొని తన యాత్ర కొనసాగిస్తానన్నారు.

రజక స్థలంలో నిర్మాణం వద్దంటూ వినతి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ ఇంద్రపాలెం గ్రామంలో తర తరాలుగా రజక వృత్తి చేసుకుంటున్న ఆ రజక స్థలంలో నిర్మాణాలు చేసి రజక వృత్తిదారుల జీవనభృతికి ఆటంకం కలిగించవద్దని ఆ గ్రామానికి చెందిన నాయకులు అధికారులకు స్పష్టం చేశారు. ఎంతో కాలంగా ఆ స్థలంలో రజకుల వృత్తి చేసుకుని జీవనం సాగిస్తున్నారని అందువల్ల ఆ స్థలంలో నిర్మాణం చేసి వారి పొట్ట కొట్టవద్దు అంటూ వేడుకున్నారు.

మంగళవారం ఇంద్రపాలెం గ్రామ పంచాయతీలో స్థానిక నాయకులతో తహశీల్దార్ వి మురార్జీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురార్జీ మాట్లాడుతూ ఆ స్థలంలో ఇప్పటికే గ్రామ సచివాలయం నిర్మించామని పక్క స్థలంలో ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం అభిప్రాయాన్ని తీసుకుంటున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆరోగ్య కేంద్రం అక్కడే నిర్మిస్తామని మురార్జీ చెప్పడంతో అక్కడ ఆ గ్రామానికి చెందిన నాయకులతో పాటు రజకులు కూడా అతనిపై మండిపడ్డారు. ఎన్నో ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉండగా రజకులు జీవనం సాగించే స్థలంలో నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు మాట్లాడుతూ వారు ఎన్నో ఏళ్లుగా ఆ స్థలంలో బట్టలు ఉతుకుతూ ఆరేసుకుని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. తక్షణమే ఆరోగ్య కేంద్రాన్ని వేరే ప్రభుత్వ స్థలాలలో నిర్మాణం చేయాలని లేని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.